


ప్రభాత **సూర్య** PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్

30-1-2026

వెల: రూ.5/-

పేజీలు: 8

సంపుటి: 01

సంచిక: 150

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



# అదృష్టంతో విజయం వరించదు

- కృషి, లక్ష్యం ఉంటేనే సాధ్యం
- గ్లోబల్ మ్యాప్‌లో తెలంగాణ అగ్రస్థానమే లక్ష్యం
- హార్వర్డ్‌లో భారతీయ విద్యార్థులతో సిఎం రేవంత్

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** విజయం అనేది అదృష్టం వల్ల రాదని.. నిరంతర కృషి, లక్ష్యం పట్ల స్పష్టత ఉంటేనే సాధ్యమని తన విజయ మంత్రాన్ని సిఎం రేవంత్ రెడ్డి హార్వర్డ్‌లో విద్యార్థులకు బోధించారు. భారతీయ విద్యార్థుల ప్రత్యేక ఆహ్వానం మేరకు సిఎం రేవంత్ క్యాంపస్‌ను సందర్శించారు . ఈ మేరకు విద్యార్థులతో తన ఆలోచనలను పంచుకున్నారు. కెరీర్ ప్రారంభంలో ఎదురయ్యే ఒడుదొడుకులను ఎలా అధిగమించాలో విద్యార్థులకు దిశానిర్దేశర చేశారు. విజన్ తెలంగాణను గ్లోబల్ మ్యాప్‌లో

2లో



# స్కామ్‌లకు కేంద్రంగా తెలంగాణ

- కుంభకోణాలు, అవినీతి వ్యవహారాలు
- టీవీ సిరియల్‌లా సాగుతున్న ట్యాపింగ్
- మంత్రుల మధ్య తీవ్రస్థాయిలో విభేదాలు
- మండిపడ్డ బిజెపి ఎంపి డాక్టర్ లక్ష్మణ్




# ఇప్పటికే కు 80 లక్షల మంది దర్శనం

## రాత్రికి కోటికి మించే అవకాశం

- శాశ్వత అభివృద్దికోసం మరో 41 ఎకరాల భూసేకరణ
- శాశ్వతంగా కాటేజీలు, ఫంక్షన్ హాళ్లు, మౌళిక సదుపాయాలు
- జంపన్నవాగునిరంతరంగా పారేలా చర్యలు

2లో

## మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు

# భూమి అప్పగింత

## చరిత్రలో నిలిచిపోయే రోజ అన్న డిప్యూటి సిఎం



- ఆదిలాబాద్, కొత్తగూడెం ఎయిర్ పోర్టులను త్వరితగతన పూర్తి చేయాలి
- బేగంపేట సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- మామునూరు ఎయిర్‌పోర్ట్ కల సాకారంకాబోతోంది
- కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే మామునూరు ఎయిర్‌పోర్ట్ కు అవసరమైన భూమిని సేకరించి గురువారం కేంద్ర విమానయాన శాఖకు అప్పగించడం చరిత్రలో నిలిచిపోయే రోజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. వరంగల్ జిల్లాలోని మామునూరు ఎయిర్‌పోర్ట్ కు అవసరమైన 300 ఎకరాల భూమిని కేంద్ర వైమానిక శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు అప్పగించడం చరిత్రలో నిలిచిపోయే రోజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం బేగంపేట విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. మామునూరు

2లో

# కెసిఆర్‌కు నోటీసులు

- ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం
- బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు సిట్ నోటీసులు
- నేటి మధ్యాహ్నం విచారణ చేపడతామని వెల్లడి

## నేటి విచారణకు రాలేను

- మున్సిపల్ ఎన్నికలతో బిజీగా ఉన్నా
- ఇకముందు విచారణకు సహకరిస్తా
- నోటీసులను ఎర్రవల్లికి పంపించండి
- విచారణ కూడా ఇక్కడే చేపట్టాలి
- సిట్ నోటీసులకు కెసిఆర్ సమాధానం

:సిట్ నోటీసులపై తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు స్పందించారు. ఈ మేరకు గురువారం సిట్ అధికారులకు ఆయన లేఖ రాశారు. నేటి విచారణకు హాజరు కాలేనని ఆ లేఖలో కేసీఆర్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల కారణంగా విచారణను వాయిదా వేయాలని కోరారు.

హైదరాబాద్,జనవరి29(ఆర్ఎన్ఎ):ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత రాష్ట్ర సమితి అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. నందినగర్‌లోని






2లో

# భక్తజన సంద్రంగా మేడారం

## లక్షలాదిగా తరలివస్తున్న జనం

# కెసిఆర్‌కు నోటీసులు కక్షసాధింపు చర్య

## ఇది ప్రతీకారం తప్ప మరోటి కాదు

## ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** విచారణల పేరుతో మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్



2లో



# దేశ అభివృద్ధి లక్ష్యంగా నిర్ణయాలు

## ఐరోపా సమాఖ్యతో ఒప్పందంపై మోడీ

రాష్ట్రపతి ప్రసంగం ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించదని వ్యాఖ్య

2లో

## అశ్రునయనాల మధ్య

# అజిత్ అంత్యక్రియలు



2లో



## అంతరాయం లేకుండా రాష్ట్రంతో

# విద్యుత్ సరఫరా

- రాజస్థాన్, గుజరాత్ విధానాలు అధ్యయనం చేయాలి
- పునరుత్పాదక ఇంధన రంగాల పనులు వేగవంతం చేయాలి
- ఉస్మానియా తదితర ఆస్త్రలు నిర్మాణం వేగంగా సాగాలి

# ఇప్పటికే కు 80 లక్షల మంది దర్శనం

(మొదటి పేజీ తరువాయి)

**మేడారం,ప్రభాత సూర్య :** మేడారం సమ్మక్క-సారక్క మహా జాతరలో భక్తుల తాకిడి గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మేడారంలో మీడియాతో మాట్లాడిన మంత్రి మాట్లాడుతూ, గురువారం దాదాపు 80 లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని, సమ్మక్క గద్దెపైకి వచ్చే సమయానికి ఈ సంఖ్య కోటికి మించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ తదితర పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు మేడారానికి తరలివస్తున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. మేడారం జాతర శాశ్వత అభివృద్ధి కోసం ఇప్పటికే 29 ఎకరాల భూమిని సేకరించామని, మరో 41 ఎకరాల భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. మొత్తంగా సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో శాశ్వత మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయను న్నట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో శాశ్వతంగా కాటేజీలు, ఫంక్షన్ హాళ్లు, మరిన్ని మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మించనున్నట్లు వివరించారు. క్షిణ భారత కుంభమేళాగా పేరొందిన మేడారం జాతర ప్రాధాన్యత ను మరింత పెంచేందుకు బాసర నుంచి భద్రాచలం వరకు రూ.2,500 కోట్ల వ్యయంతో టెంపుల్ సర్క్యూట్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధిలో మేడారం ఆలయాన్ని కూడా భాగంగా చేర్చనున్నట్లు ఆయన ప్రకటించారు. జంపన్న వాగులో ఏడాది పొడవునా నీరు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం రామప్ప?లక్నవరం?జంపన్న వాగు వరకు పైప్‌లైన్ ద్వారా నీటిని తరలించే ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, వాగుపై చెక్‌డ్యామ్‌లు నిర్మించి శాశ్వత నీటి నిల్వకు ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. మేడారం ప్రాంతానికి ఇప్పటికే ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని, దాని ప్రకారం అంతర్గత రోడ్ల అభివృద్ధి, ఎకో పార్కుల ఏర్పాటు, పర్యాటక సౌకర్యాల విస్తరణ చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని భక్తులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు.

# అంతరాయం లేకుండా రాష్ట్రంతో విద్యుత్ సరఫరా

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్,ప్రభాత సూర్య** రాష్ట్రంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. అలాగే, పునరుత్పాదక ఇంధన రంగంలో చేపడుతున్న కార్యక్రమాలను వేగవంతం చేయాలని, ప్రాజెక్టుల అమలులో నిర్ణీత కాలపరిమితులను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇంధన, వైద్య ఆరోగ్య, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, పరిశ్రమలు, మైన్స్, టిజిఐఐసి, భారత ఫ్యూచర్ సిటీ , ఇరిగేషన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, మూసీ సుందరీకరణ, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స తదితర శాఖల పనితీరుపై విభాగాల వారీగా గురువారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, టిజి ట్రాన్స్‌కో, టిజి జెన్‌కో, టిజి ఎస్‌పిడిసిఎల్, టిజి ఎన్‌పిడిసిఎల్ విభాగాలలో కొనసాగుతున్న ప్రతిపాదిత ప్రాజెక్టుల పురోగతి, అలాగే భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో విద్యుత్ రంగంలో అమలవుతున్న విధానాన్ని పరిశీలించి మన రాష్ట్రంలో కూడా వివిధ డిస్కంలలో అమలు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు చేపట్టిన పనుల పురోగతిపై సి.ఎస్ కు వివరించారు. ఇ-గవర్నెన్స్, తదితర అంశాలు, అండర్ గ్రౌండ్ కేబులింగ్, విజన్ 2047 లక్ష్యాలు, గ్రేటర్ హైదరాబాద్ భవిష్యత్ విద్యుత్ అవసరాల మేరకు ప్రతిపాదించిన చంద్రవెల్లి, రాయదుర్గం, షాద్ నగర్, పరిగి లో విద్యుత్ సబ్ స్టేషన్ల పనుల పురోగతి పై సి.ఎస్ సమీక్షించారు. ఃాష్ట్రంలో వరంగల్, ఆల్వాల్, సనత్ నగర్, ఎల్.బి.నగర్, న్యూ ఉస్మానియా, నిమ్స్ ఆసుపత్రి విస్తరణ పలు ప్రాంతాలలో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రుల భవనాల పురోగతి, ప్రజలకు అందుతున్న వైద్య సేవల నాణ్యత, వైద్య సదుపాయాల లభ్యత, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల సరఫరా, వైద్య శాఖలో నర్సింగ్, వైద్యుల నియమకాలు, ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన ఇహెచ్‌ఎస్ పథకం, వైద్య పరికరాల సరఫరా తదితర అంశాలపై సి.ఎస్ సమీక్షించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సి.ఎస్ ఆదేశించారు. ముఖ్యంగా గ్రామీణ, దూర ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు సమర్థవంతంగా అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

# కెసిఆర్‌కు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన నివాసానికి వెళ్లి అందజేశారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణ చేస్తామని నోటీసుల్లో పేర్కొన్నారు. వయసు దృష్ట్యా పీఎస్‌కు రావాల్సిన అవసరం లేదని సిట్ పేర్కొంది. ఈ కేసులో ఇటీవల మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌తో పాటు మాజీ ఎంపీ సంతోష్‌రావును సిట్ విచారించిన విషయం తెలిసిందే. ప్రధానంగా ఇప్పటివరకు ఈ కేసుకు సంబంధించి మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ రావులను సిట్ విచారించిన విషయం తెలిసిందే. తాజాగా.. కేసీఆర్‌నూ విచారించాలని సిట్ నిర్ణయించింది. ఇందులో భాగంగానే విచారణ చేపట్టేందుకు సిట్ అధికారులు సన్నద్ధమైనట్టు సమాచారం. రెండేళ్లుగా సాగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు తుది అంకానికి చేరుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే సిట్‌ను పూర్తిగా ప్రక్షాళన చేసి.. సీపీ సజ్జనార్ నేతృత్వంలో మార్పులు చేర్పులు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన పోలీస్ అధికారులను విచారించి, వారిని రిమాండ్‌కు తరలించారు. ఆ తరువాత ఫోన్ ట్యాపింగ్‌లో బాధ్యులుగా ఉన్నవారిని విచారించి వారి నుంచి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఈ కేసులో భాగంగా.. మాజీ ముఖ్యమంత్రిని సిట్ అధికారులు విచారించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే కేసీఆర్ ఈ విచారణకు హాజరవుతారా? లేదా? అనేది ఉత్కంఠగా మారింది.ఆ లేఖలో కేసీఆర్ ఇంకా ఏమన్నారంటే.. 'మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో బిజీగా ఉన్నాను. నామినేషన్ల దాఖలుకు రేపే ఆఖరి రోజు. పలువురు అభ్యర్థులకు బీఫాంలు ఇవ్వాల్సి ఉంది. మరో రోజు విచారణకు పిలిస్తే తప్పకుండా హాజరవుతా' అని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలని సిట్ ఇచ్చిన నోటీసులకు కేసీఆర్ స్పందించారు. సిట్ నోటీసులకు కేసీఆర్ ప్రత్యుత్తరం పంపారు. శుక్రవారం విచారణ రాలేనని పోలీసులకు తెలిపారు. తనను ఎర్రవల్లిలో విచారణ చేయాలని కోరారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లకు రేపే చివరి తేదీ అయినందున విచారణకు రాలేనని వివరించారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నేతగా విచారణకు పూర్తిగా సహకరిస్తానని కేసీఆర్ వెల్లడించారు. 160 సీఆర్‌పీసీ కింద విచారణను ఒకే ప్రాంతంలో చేయాలన్న నిబంధనలు లేవని పేర్కొన్నారు. భవిష్యత్తులో నోటీసులన్నింటిని ఎర్రవల్లికే పంపాలని ప్రత్యుత్తరంలో కేసీఆర్ కోరారు.సిట్ అధికారులు గురువారం తనకు నోటీసులు జారీ చేయడంపై కేసీఆర్ సానుకూలంగా స్పందించారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు నందినగర్‌లోని నివాసంలో అందుబాటులో ఉండాలని వారు కోరారు. అయితే.. మున్సిపల్ ఎన్నికల నామినేషన్లకు శుక్రవారమే ఆఖరు తేదీ కావడంతో.. అభ్యర్థులను ఖరారు చేయడంతో తాను బిజీగా ఉన్నానని విచారణను మరోరోజు జరపాల్సిందిగా కేసీఆర్ పోలీసులకు తెలిపారు. జూబ్లీహిల్స్ ఏసీపీ పి.వెంకటగిరికి శుక్రవారం తాను హాజరు కాలేకపోవడానికి గల కారణాలను వివరిస్తూ రెండు పేజీల లేఖ రాశారు. సెక్షన్ 160 సీఆర్పీసీ ప్రకారం మరో రోజున తనను ఎర్రవల్లిలోని నివాసంలో విచారించాలి. అంతేకాదు ఈ సెక్షన్‌లోని నిబంధనల మేరకు నాకు మీరు ముందస్తు నోటీసులు పంపించి ఆ తర్వాతే విచారించాలి. మరో విషయం 65 ఏళ్లు పైబడిన పురుషులను వారు విచారణ కోసం పోలీస్ స్టేషన్ వెళ్లనవసరం లేదు. పోలీసులే వారి ఇంటివద్దకు వెళ్లి విచారణ చేపట్టాలి. ఇకపై నాకు పంపాల్సిన నోటీసులను నేను నివసిస్తున్న ప్రాంతానికి అంటే.. ఎర్రవల్లికే పంపాలి.

# మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు భూమి అప్పగింత

తరహాలోనే ఆదిలాబాద్, కొత్తగూడెం పట్టణాల్లో ఏర్పాటు చేయదలచిన ఎయిర్‌పోర్ట్ ల నిర్మాణం పనిని వేగవంతం చేయాలని కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. తెలుగు గడ్డపై పుట్టిన వ్యక్తి కేంద్రంలో వైమానిక శాఖ మంత్రిగా ఉండడం అభినందనీయమని వారు తెలంగాణ రాష్ట్ర అవసరాలను గుర్తిస్తూ సహకారం అందించాలని డిప్యూటీ సీఎం కోరారు. 2007లోనే ఎయిర్‌పోర్ట్ అథారిటీతో మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి ఒప్పందం చేసుకున్నప్పటికీ గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు పట్టించుకోక పోవడంతో వరంగల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం ఆలస్యమైందని డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని టూ టైర్ సిటీలు అయినా కొత్తగూడెం ఆదిలాబాద్ లో ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేయాలని కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టగానే రామ్మోహన్ నాయుడును రాష్ట్ర క్యాబినెట్ మొత్తం కోరగా వారు సానుకూలంగా స్పందించి ముందుకు వెళ్లడం శుభసూచకం అని తెలిపారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ 1930లో నిజాం కాలంలోనే పనులు మొదలుపెట్టారని ఇది ఆనాడు దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఎయిర్‌పోర్ట్ అని డిప్యూటీ సీఎం తెలిపారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ భూ సేకరణకు 300 కోట్లు అవసరమని గుర్తించి వాటిని వెంటనే విడుదల చేసి వడివడిగా అడుగులు వేసి భూసేకరణ ప్రక్రియను పూర్తి చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు.

# కెసిఆర్‌కు నోటీసులు కక్షసాధింపు చర్య

కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపించారు. కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడని, నోటీసులతో చరిత్రను చెరిపేయలేరని కేటీఆర్ వెల్లడించారు. ఇది విచారణ కాదు.. ఇది ప్రతీకారం. ఇది న్యాయం కాదు.. ఇది రాజకీయ దురుద్దేశం. కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు. నోటీసులతో, బెదిరింపులతో తెలంగాణ చరిత్రను చెరిపేయలేరు. తెలంగాణ ఉద్యమాన్ని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు. ఈ కక్షసాధింపు రాజకీయాలను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తోంది.'చావు నోట్లో తలబెట్టి.. కేసీఆర్ సచ్చుడో - తెలంగాణ వచ్చుడో అనే మొక్కవోని సంకల్పంతో సుదీర్ఘ ఉద్యమం చేసి తెలంగాణను సాధించిన మహానాయకుడు కేసీఆర్. సాధించిన తెలంగాణను పదేళ్ల తన పాలనతో ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు కేసీఆర్. సబ్బండ వర్గాలను కడుపులో పెట్టుకుని, రాష్ట్రాన్ని చంటి బిడ్డలా చూసుకుంటూ సాగునీటి విప్లవం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతు బీమా, దళితబంధు వంటి పథకాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప విజనరీ కేసీఆర్. అడ్డగోలు హామీలు ఇచ్చి, అబద్దాల పునాదుల మీద అధికారంలోకి వచ్చిన అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రజల నోట్లో మట్టి కొట్టి, ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైంది. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, పాలనా లోపాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు, ఇప్పుడు విచారణల పేరుతో కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం అత్యంత దుర్మార్గమైన కక్షసాధింపు రాజకీయానికి నిదర్శనం' అని కేటీఆర్ అన్నారు. ప్రజల పక్షాన నిలబడి, ప్రజల గొంతుకగా ఈ అన్యాయ పాలనపై పోరాటం కొనసాగిస్తాం. తెలంగాణ చరిత్రను విచారణలతో కాదు.. ప్రజల తీర్పుతోనే రాస్తారు' అంటూ మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# అశ్రునయనాల మధ్య అజిత్ అంత్యక్రియలు

**ముంబై,ప్రభాత సూర్య :** అశ్రునయనాల మధ్య దివంగత మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ అంత్యక్రియలు ముగిశాయి. గురువారం ఉదయం పుణెలోని బారామతి సమీపంలోగల విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించారు. పవార్ పెద్దకుమారుడు అంత్యక్రియలను నిర్వహించారు. అంతకముందు.. కేంద్ర మంత్రి అమిత్ షా, బీజేపీ చీఫ్ నితిన్ నబిన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ శ్రద్ధాంజలి ఘటించారు. తమ అభిమాన నేతకు తుది వీడ్కోలు పలికేందుకు ప్రతిష్ఠాన్ మైదానానికి ప్రజలు పోటెత్తడంతో ఆ ప్రాంతం జనసంద్రాన్ని తలపించింది. ప్రభుత్వ లాంఛనాల నడుమ తండ్రి చితికి ఆయన కుమారుడు నిప్పంటించారు. అజిత్ పవార్‌కు తుది వీడ్కోలు పలుకుతూ ఆయన భార్య సునేత్ర, ఇతర కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. అజిత్ పవార్‌ను కోల్పోయినందుకు పార్టీ నేతలు, అభిమానులు శోకసంద్రంలో మునిగిపోయారు. బుధవారం ఉద్యం విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ నేత అజిత్ పవార్ అంత్యక్రియలు బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ గ్రౌండ్‌లో ప్రభుత్వ లాంఛనాలతో చేపట్టారు. గురువారం ఉదయం ప్రారంభమైన అంతిమ యాత్రలో వేల మంది అభిమానులు పాల్గొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ఎపి మంత్రి నారా లోకేష్ సహా చాలా మంది ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళు లర్పించారు.బారామతి విమానాశ్రయం దగ్గర జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ (66) మరణించారు. ఈ దుర్ఘటనలో మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. అజిత్ పవార్ మృతదేహాన్ని మంగళవారం రాత్రి పుణ్యశ్లోక అహిల్యాదేవి ఆస్పత్రి నుంచి.. కాటేవాడిలోని ఇంటికి తరలించారు. ఉదయం 9 గంటలకు విద్యా ప్రతిష్ఠాన్ క్యాంపస్ నుంచి అంతిమ యాత్ర మొదలైంది. పూలతో అలంకరించిన రథంలో మృతదేహాన్ని తీసుకెళ్లారు. నగరంలోని ప్రధాన రోడ్ల గుండా ఈ యాత్ర సాగింది. 'అజిత్ దాదా అమర్ రహే' అంటూ అభిమానులు నినాదాలు చేశారు. తర్వాత భౌతికదేహాన్ని విద్యా ప్రతిష్ఠాన్ గ్రౌండ్‌కు చేర్చారు. అక్కడ రాష్ట్ర లాంఛనాలతో అంతిమ సంస్కారాలు జరిగాయి. అజిత్ పవార్ కుమారులు చివరి క్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, శరద్ పవార్, సుప్రియా సూలే సహా అన్ని పార్టీల నేతలూ పాల్గొన్నారు. అజిత్ పవార్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోడి, ఇతర ప్రముఖులు సంతాపం ప్రకటించారు.

# అదృష్టంతో విజయం వరించదు

అగ్రస్థానంలో నిలబెట్టడమే తన ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కేవలం ఐటీ హబ్‌గానే కాకుండా అన్నిరంగాల్లో నూ మేటిగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంటోంది. తన పర్యటనలో భాగంగా సీఎం పలు కీలక సమావేశాలు, అంతర్జాతీయ సంస్థలతో చర్చలు, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ముఖ్యంగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హార్వర్డ్ బిజినెస్ స్కూల్లో భారతీయ విద్యార్థులతో జరిగిన భేటీ.. రాజకీయ, విద్య, ఆర్థిక వర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది. సీఎం అమెరికా పర్యటన తెలంగాణకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే కాకుండా విదేశాల్లో ఉన్న విద్యార్థులను రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేసేలా ఉంది. విద్యార్థులతో జరిగిన చర్చా గోష్ఠిలో సీఎం రేవంత్ తన రాజకీయ ప్రస్థానాన్ని, ఎదుర్కొన్న సవాళ్లను వివరించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్ట్ గురించి ప్రస్తావించారు. తెలంగాణ అభివృద్ధిలో అంతర్జాతీయ ప్రమాణాలను ఎలా పాటిస్తున్నామో చెప్పారు. భారతదేశ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని సీఎం అభిప్రాయపడ్డారు. విద్యార్థులు పొందుతున్న ఈ ప్రపంచ స్థాయి విద్య, కేవలం మీ కెరీర్ కోసమే కాకుండా దేశాభివృద్ధికి ఉపయోగపడాలని మార్గనిర్దేశర చేశారు. భారతీయ యువత మేధస్సు ప్రపంచాన్ని శాసిస్తోందని వ్యాఖ్యానించారు. హార్వర్డ్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు, అంతర్జాతీయ వేదికలపై హైదరాబాద్, తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించాలని సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న అద్భుతమైన అవకాశాల గురించి ప్రపంచానికి చాటి చెప్పాలని కోరారు.

# స్కామ్‌లకు కేంద్రంగా తెలంగాణ

**న్యూఢిల్లీ,ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్రంలో స్కామ్‌లు వేగంగా పరిగెడుతున్నాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చారని.. కానీ అమలు కావడం లేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడిచినా, వైఫల్యాలను మెరుగుపరచడానికి కాలయాపన చేస్తున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణలో కుంభకోణాలు, అవినీతి, మంత్రుల మధ్య గొడవలు రోజువారీ వార్తలుగా మారాయని లక్ష్మణ్ తెలిపారు. రాష్ట్రం స్కామ్‌లకు పరిశోధన కేంద్రంగా మారిందని ఆయన అన్నారు. కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడంపై స్పందిస్తూ.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని రోజువారీ టీవీ సీరియల్‌గా మార్చారని, రోజుకో పేరును ప్రస్తావిస్తూ సిట్ పేరిట కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ సాధించలేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులను శిక్షించిన పాపాన పోలేదని ఎంపీ విమర్శించారు. తెలంగాణలో బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందనే అనే భయంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి గేమ్ ఆడుతున్నాయని ఎంపీ ఆరోపించారు. మున్సిపాలిటీలలో కనీస సదుపాయాలు కల్పించడం లేదన్నారు. 106 మున్సిపాలిటీల అభివృద్ధికి ఎన్ని కోట్లు ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం స్మార్ట్ సిటీ, పట్టణాల అభివృద్ధి కోసం పని చేస్తోందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికుల జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉందని విమర్శించారు.

# దేశ అభివృద్ధి లక్ష్యంగా నిర్ణయాలు

**న్యూఢిల్లీ,ప్రభాత సూర్య :** పార్లమెంటు సమావేశాలు బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. గురువారం పార్లమెంట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా మీడియాతో ప్రధాని మోదీ మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ప్రధాని మోదీ పార్లమెంట్ వద్ద మీడియాతో మాట్లాడారు. దేశ అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం ఏ నిర్ణయమైనా తీసుకుంటుందని అన్నారు. ప్రజల అభివృద్ధి సౌభాగ్యాలే లక్ష్యంగా పథకాలు, నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఆధునిక సాంకేతికతలో మార్పులకు అనుగుణంగా తాము మారతామని చెప్పారు. అయితే, ప్రజలకు మేలు చేకూర్చే విధంగా తమ నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకుంటూ సాంకేతికతను జోడించి ముందుకు సాగుతామని అన్నారు. ప్రజల స్థానాన్ని సాంకేతికత భర్తీ చేయజాలదని కూడా ప్రధాని స్పష్టం చేశారు. ఃాష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించిందని అన్నారు. ప్రపంచానికి భారత్ ఆశాకిరణమని చెప్పారు. ఇక ఈయూతో వాణిజ్య ఒప్పందంతో కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ప్రధాని తెలిపారు. ఈ ఒప్పందం నుంచి భారత పారిశ్రామిక వర్గాలు లబ్దిపొందాలని సూచించారు. నాణ్యమైన ఉత్పత్తులను ఈయూ దేశాలకు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఐరోపా సమాఖ్యతో కుదిరిన స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం గురించి ప్రస్తావించారు. అది శుభసూచికమన్నారు. రీఫార్మ్-పెర్ఫామ్- ట్రాన్స్‌ఫామ్ అంటూ బ్జడెట్ టోన్‌లో మాట్లాడారు. ప్రస్తుతం భారత్ రీఫార్మ్ ఎక్స్‌ప్రెస్‌లో ముందుకెళ్తోందని, ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తోందని చెప్పారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

## ఫిబ్రవరి 2న గ్రామీణ స్థాయి నిరసనలను జయప్రదం చేయండి

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా


**భువనగిరి, జనవరి 29(ప్రభాత సూర్య):** ఫిబ్రవరి 2న ఉపాధి హామీ ఫౌండేషన్ డే సందర్భంగా ఉపాధి హామీ చట్టం మొదట అమలైన రోజున మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ గ్రామీణ స్థాయిలో నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా ఒక ప్రకటన ద్వారా తెలియజేసినారు. 2005 గ్రామీణ పేదల కోసం తీసుకొచ్చిన మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేదలకు జీవనాధారంగా ఉపయోగపడింది అన్నారు. 2005లో అమలులోకి వచ్చిన ఉపాధి హామీ చట్టం ద్వారా గత 15 సంవత్సరాలలో దేశవ్యాప్తంగా రూ. 9.98 లక్షల కోట్లు ఖర్చు చేసి 4700 కోట్ల పనిదినాలు కల్పించబడ్డాయని తెలిపారు. కోట్లాది గ్రామీణ పేదలకు ఇది జీవించే హక్కు, బతికే ఆధారం, బేరం ఆడే శక్తి కల్పించిందని చెప్పారు. కానీ కార్పొరేట్



శక్తుల కోసం మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన 2025 జి రామ్ జి కొత్త చట్టం పేదల బతుకులపై ప్రాణాంతకమైన దాడి తెచ్చారని అన్నారు. కొత్త చట్టం 125 రోజులు పని అంటోందిని ఇది పచ్చి బూటకమని విమర్శించారు. ఈ కొత్త చట్టంలో కార్మికులకు హక్కులు లేవుని, హామీ లేదని, భద్రత కూడా లేదుని ఆవేదన వెలిబుచ్చారు. ఉపాధి హామీ స్థానంలో కార్పొరేట్ల లాభాల పథకం పెట్టారని అన్నారు. పాత చట్టం ప్రజలకు ఉపయోగపడితే, కొత్త చట్టం గ్రామీణ ధనిక వర్గాలకు ఉపయోగపడే విధంగా తీసుకొచ్చారని అన్నారు. పాత చట్టం రైతులకు ఉపయోగ పడిందని, గ్రామీణ అభివృద్ధికి, పేదల కొనుగోలు శక్తి, మహిళలకు భద్రత, సామాజిక న్యాయానికి అండ ఉన్నదని అన్నారు. 2025 మోదీ తీసుకొచ్చిన చట్టం గ్రామీణ పేదలకు నష్టం కలిగించిందని, మహిళల భద్రతపై దాడిని, దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలపై దాడిని, ఇది మొత్తం గ్రామీణ సమాజంపై జరిగిన దాడిని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. మోడీ తెచ్చిన కొత్త ఉపాధి చట్టం రద్దు చేసి 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని పునరుద్ధరించాలి కోరుతూ ఫిబ్రవరి 2న దేశవ్యాప్తంగా గ్రామీణ స్థాయిలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలలో గ్రామీణ పేదలు, వ్యవసాయ కూలీలు, సన్నా చిన్న కారు రైతాంగం, పేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు.

# వైభవంగా మహా రుద్ర సహస్ర చండీయాగం

## పాల్గొన ఎమ్మెల్యేలు మాల్ రెడ్డి రంగారెడ్డి,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి





**తుర్కయంజాల్,జనవరి 29, ప్రభాత సూర్య:** మహా రుద్ర సహస్ర చండీ యాగంలో భాగంగా శ్రీ రేణుకా రాజరాజేశ్వరి పీఠం మెళ్ళూరి నవీన్ శర్మ ఆధ్వర్యంలో రెండవ రోజు గురువారం ఆదిభట్ల సర్కిల్ పరిధి లోని రాగన్నగూడ లో ఏర్పాటు చేసిన యాగ శాలలో చండీ అనుస్టానములు, రుద్ర పారాయణదులు, అభిషేకం, లక్ష బిల్వర్చన, మేధా దక్షిణా మూర్తి హోమాలను ఘనంగా నిర్వహించారు. ఈ యాగంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి లు పాల్గొని శ్రీ రేణుక అమ్మవారి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల చేత హోమాలు, యజ్ఞాలు నిర్వహించారు. ఈ యాగంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొంతశీ వెంకట్ రెడ్డి,కొత్త కురుమ మంగమ్మ శివ కుమార్,ఎలిమినేటి నరసింహారెడ్డి,కోశిక ఐలయ్య, సామ భీమ్ రెడ్డి,రవీందర్ రెడ్డి,సామ సంజీవరెడ్డి, ధనుపాల్ రెడ్డి,ఎలిమేటి వెంకట్ రెడ్డి, జయేందర్ రెడ్డి, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఉద్యోగులను సర్పంచులు ఇబ్బంది పెట్టకండి

## మావి చిన్న జీవితాలు ,అంగన్వాడీ జిల్లా కార్యదర్శి మంగమ్మ


**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి29:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం రొయ్యపల్లి గ్రామంలో గత మూడు రోజుల క్రితం అంగన్వాడీ టీచర్ జాతీయ జండాను ఎగురవేయలేదంటూ గ్రామ సర్పంచి మీడియాలో,పత్రికల్లో అసత్య ప్రచారాలు చేస్తున్నారంటూ అంగన్వాడీ టీచర్ల సంఘం జిల్లా కార్యదర్శి మంగమ్మ అన్నారు.రొయ్యపల్లి అంగన్వాడీ టీచర్ లక్ష్మీ గత కొన్ని నెలలుగా ప్రసూతి సెలవులలో ఉందని, ఆమె ఆరోగ్యం బాగా లేనందున సెలవు పెట్టుకున్నారని ఆమె తెలిపారు.అంగన్వాడీ కేంద్రాలలో పనిచేస్తూ ప్రభుత్వం ఎలాంటి పనిని కేటాయించిన తాము కష్టపడి పనిచేస్తున్నామని,మా జీవితాలు చిన్నవి కనుక మమ్మల్ని లేని పోనీ ఇబ్బందులకు గురిహేయొద్దని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.అంగన్వాడీ టీచర్ల బాధలు అంతా ఇంతా కాదని గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వాలతో పోరాటాలు చేస్తూ తమ బతుకులు నెట్టుకొస్తున్నట్లు తెలిపారు. అయినా కూడా గ్రామాలలో మమ్మల్ని మహిళలు అని కూడా చూడకుండా కొంత మంది ఇబ్బందులకు గురిచేస్తున్నారని,కొన్ని సంవత్సరాలుగా నుండి రిటైర్మెంట్ అయిన ఉద్యోగులు ఉన్నారని వారు ఎలాంటి సదుపాయాలు లేకుండా నానా ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె పేర్కొన్నారు.అంగన్వాడీ టీచర్ల బతుకులు రాను రాను ముష్టి ఎత్తుకుని బతికే పరిస్థితి దాపురించిందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.అంగన్వాడీ బతుకులు అటు ప్రజలు ఇటు ప్రభుత్వం మధ్య నలిగిపోతున్న జీవితాలన్నారు.ప్రభుత్వం కూడా తమ పని భారాన్ని తగ్గించేటట్టు చూడాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.తాము గ్రామాల్లో పనిచేస్తున్నాం మీరు కూడా ప్రజా సేవ చేయడానికి ఎన్నికయ్యారు కావున అందరం కలిసి కట్టుగా పని చేసి గ్రామాభివృద్ధికి కృషి చేద్దామని ఆమె అన్నారు.





# నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా అదనపు ఎస్పీ

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 29:** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ రెండవ రోజు సందర్భంగా నర్సాపూర్ లోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ సందర్భంగా అధికారులు చేసిన ఏర్పాట్లను స్థానిక అధికారులతో కలిసి జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ పరిశీలించారు ఈ సందర్భంగా అధికారుల పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికలను నిర్వహించేందుకు జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్లు కూడా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి అని ఆయన సూచించారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు శాఖ తరపున పూర్తి ఏర్పాట్లు చేసినట్లు ప్రకటించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాలి అని అన్నారు. కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ సీఐ జాన్ రెడ్డి, ఎస్సై రంజిత్ రెడ్డి అధికారులు పాల్గొన్నారు.





# హనుమాన్ గుడి నిర్మాణానికి టైల్స్ దాతగా మాజీ సర్పంచ్ పాండురంగ నాయక్

## పిటిఎన్ సేవా ట్రస్ట్ చైర్మన్ పానుగోతు తరుణ్ నాయక్

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 29(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల ఉమ్మడి రాచకొండ గ్రామపంచాయతీ కడిలాబాయితండా గ్రామపంచాయతీ ఐదుదోనలు తండా గ్రామంలో హనుమాన్ గుడి నిర్మాణానికి టైల్స్



దాతగా నిలిచిన వెంకం బావి తండా మాజీ సర్పంచ్ పాండురంగ నాయక్ వారి కుమారుడు పిటిఎన్ సేవా ట్రస్ట్ చైర్మన్ పానుగోతు తరుణ్ నాయక్ గుడి నిర్మాణానికి దాదాపు 20వేల అంచనతో టైల్స్ దాతగా నిలిచారు. ఈ కార్యక్రమంలో చందర్ నాయక్, దేవా నాయక్, శివా నాయక్, రవి నాయక్, భాస్కర్ నాయక్, నరేందర్ నాయక్, తరుణ్ నాయక్, రవీందర్ నాయక్, కోట నాయక్, శ్రీకాంత్ నాయక్, లక్ష్మణ్ నాయక్, శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేపట్టిన మహా యజ్ఞానికి తామంతా సంపూర్ణ మద్దతు

## యువత మద్యానికి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు

## సర్పంచ్ కరంటోత్ లచ్చు నాయక్




**సంస్థాన్ నారాయణపూర్,జనవరి 29(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలం గంగమూల తండాలో మద్యం నియంత్రణపై అవగాహన ర్యాలీ సర్పంచ్ కరంటోత్ లచ్చు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేపట్టిన మహా యజ్ఞానికి తామంతా సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఆయన కోరుకున్న మధ్యరహిత గ్రామంలో గంగమూల తండా మొదటి స్థానంలో ఉంటుందని తెలిపారు.

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీసుకున్న నిర్ణయం అందరి ఆరోగ్యం కోసం తీసుకున్నాడని దానికి అందరం కట్టుబడి ఉండాలని కోరారు.యువత మద్యానికి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తద్వారా వారి కుటుంబాలు రోడ్డున పడి చిద్రమై పోతున్నాయని అందుకే వారి జీవితాలను బాగుచేయాలనే సదుద్దేశంతో మద్యం నియంత్రణ చేపట్టారని అన్నారు.గ్రామస్తులంతా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువత,మహిళలు పాల్గొన్నారు.

# సునీత బాల్ రెడ్డి బిఆర్ఎస్ నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి..... ఆ....?

- మళ్లీ ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా
- బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి సునీతా బాల్ రెడ్డి



**ప్రభాత సూర్య నర్సాపూర్ జనవరి 29:** నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో కౌన్సిలర్ గా మళ్లీ గెలిపించినట్లైతే వార్డు అభివృద్ధికి మరింత కృషి చేస్తానని 9వ వార్డు కౌన్సిలర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీత బాల్ రెడ్డి అన్నారు. గురువారం నర్సాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కౌంటర్లో తన నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొంది ఐదు సంవత్సరాలుగా 9వ వార్డులో కౌన్సిలర్ గా , ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. కాగా మళ్లీ అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి పనులు చేస్తానని తెలిపారు. రోడ్డు నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణాలు, వంటి అభివృద్ధి పనులు ఎమ్మెల్యే సునీతా రెడ్డి సహకారంతో చేస్తానని అన్నారు. అంతేకాకుండా తొమ్మిదో వార్డు ప్రజలు అందరూ నాయకునీగా కాకుండా నన్ను సేవకునిగా భావించాలని, అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించి అందరికీ అందుబాటులో ఉండి మళ్లీ సేవ చేసే అవకాశం వచ్చినందున నన్ను ఆశీర్వదించి గెలిపిస్తారన్న ధీమాను అభ్యర్థి సునీతా బాల్ రెడ్డి వ్యక్తం చేశారు. నామినేషన్ కు ముందు నర్సాపూర్ పట్టణంలో భాజా భజంత్రీలతో భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేశారు.



## బోయినపల్లి వినోద్ రావుకు శ్రీ సాయి కృప వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల శుభాకాంక్షలు

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** ఓసి జేఏసీ ఈడబ్ల్యుసి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శేర్లింగంపల్లి అధ్యక్షులుగా బోయినపల్లి వినోద్ రావు నియమితులైన సందర్భంగా గురువారం మదీనాగూడ లోని ఆయన నివాసంలో శ్రీ సాయి కృప వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ సాయి కృప వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నాగేశ్వరరావు, సురేష్ బాబు, రవి చందర్, బలవంత రెడ్డి, సంజీవరావు, అజయ్, కృష్ణారెడ్డి, కాంతారావు, రాము, సత్యనారాయణ, కాంతి రాజు, లక్ష్మీనారాయణ, సాదిక్, బినయ్ కొల్లి, మురళీకృష్ణ, రమేష్ దండే పలువురు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆదర్శ పాఠశాల 2026-27 సంవత్సరానికి ప్రవేశాల దరఖాస్తుకు ఆహ్వానం

ప్రిన్సిపాల్ కే దీప

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 29(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గల బియ్యం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాలలు 202627 సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభమైనవి 28 నుండి ఆన్లైన్లో అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని దరఖాస్తు రుసుము ఓసి లకు 200 రూపాయలు బీసీ ఎస్టీ ఎస్సీ ఈడబ్ల్యూఎస్ పిడబ్ల్యుఓ వర్గాలకు 125 కలదు ప్రవేశ పరీక్ష 19 తారీకు నాలుగో నెల 2026 గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో కార్పొరేట్ స్థాయిని విద్యను అనుభవిజ్ఞులైన అధ్యాపక బృందంతో ప్రభుత్వ రంగంలో ఆదర్శ పాఠశాల అందిస్తున్నాయని విద్యతో పాటు క్రీడలు తదితర రంగాలలో 2013 నుండి ఆదర్శ పాఠశాల విద్యార్థులు రాణిస్తున్నారని ప్రిన్సిపాల్ కే దీప తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాలమైన తరగతి గదులు డిజిటల్ లైబ్రరీ క్రీడా ప్రాంగణం డిజిటల్ తరగతి గదిలో, సైన్స్ ప్రయోగశాలలో నిరంతరం పర్యవేక్షణకు సీసీ కెమెరాలు వివృత్తి విద్య కోర్సులు వాళ్ళ కళ ఆత్మ రక్షణ కరాటే శిక్షణ యోగా తరగతులు మండల జిల్లా స్థాయి ఎంపికైన క్రీడాకారులకు విద్య మనోవిజ్ఞాన విహారయాత్రలు ఆన్లైన్లో ఖాన్ అకాడమీ ఫిజికల్ పాల వంటి అనోద అధునాతన పద్ధతుల్లో శిక్షణ ఆరవ తరగతి నుండి డిజిటల్ విద్య ఐఈపి ద్వారా బోధన 9 10 మరియు ఇంటర్ చదివే బాలికకు వసతి గృహంలో సదుపాయం కలదు ఇట్టి సదుపాయాలు ప్రభుత్వం పేద విద్యార్థులు కల్పిస్తున్నందున నారాయణపురం మండల గ్రామీణ ప్రాంతంలో ఉన్న అర్హతగల విద్యార్థులు వినియోగించుకుని ఉన్నత ప్రయాణాలు గల విద్యను ఉచితంగా పొందాలని ప్రిన్సిపాల్ దీప తెలిపారు



# చైనా మాంజా పై మాదాపూర్ పోలీసుల స్పెషల్ డ్రైవ్...

## ప్రమాదకరంగా వేలాడుతున్న నిషేధిత మాంజా తొలగింపు....

**మాదాపూర్ ప్రభాత సూర్య :** రోడ్లు, చెట్లు, విద్యుత్ స్తంభాలు, నివాస ప్రాంతాల్లో ప్రమాదకరంగా వేలాడుతున్న నిషేధిత చైనీస్ మాంజా తొలగింపునకు గురువారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పై అధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించారు. ఈ చైనీస్ మాంజా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, పక్షులు, జంతువులకు తీవ్ర ప్రమాదం కలిగిస్తుందని విధితమే. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా ఈ స్పెషల్ డ్రైవ్‌లు చేపట్టారు. ఈ క్రమంలో ఎస్. ఐ. లు బలరామ్, రాఘవేందర్, మరియు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో, అధికారుల సహకారంతో కాకతీయ హిల్స్, కావూరి హిల్స్ కాలనీ లో ప్రాంతాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు, రోడ్లు, భవనాలు తదితర వాటిపై ప్రమాదకరంగా వేలాడుతున్న మాంజాను తొలగించారు. అలాగే గాలిపటాలు, మంజా విక్రయ దుకాణాల్లో తనిఖీలు చేశారు. వీటిని వినియోగించవద్దని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దుకాణాలు, వ్యాపార కేంద్రాలను తనిఖీ చేశారు. చైనీస్ మాంజా వాడకం చట్ట విరుద్ధమని, కొన్నా, వినియోగించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. చైనా మాంజా చట్ట




విరుద్ధమని, దాని తయారీ, విక్రయం, నిల్వ లేదా వినియోగం నేరమని, ఇటువంటి చర్యలపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు



హెచ్చరించారు. చైనీస్ మాంజా విక్రయం లేదా వినియోగం ఎక్కడైనా జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఎక్కడైనా మాంజా వేలాడుతూ కనిపిస్తే జాగ్రత్తగా దాన్ని తొలగించి డిస్పోజ్ చేయాలని పోలీసులు ప్రజలకు సూచించారు...

# యలమంచి ఉదయ్ కిరణ్ పై స్ఫూర్తిదాయక గీతాల ఘన ఆవిష్కరణ..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** ఉదయించే సూర్యుడు మన ఉదయ్ కిరణ్ అన్న రా... రేవంత్ అన్న, జగదీశ్ అన్న అండగా ఉండేరా" మరియు "నిస్వార్థ సేవకు నిలువెత్తు రూపం మన అన్న ఉదయ్ కిరణ్" అనే స్ఫూర్తిదాయక గీతాలను ప్రజాసేవకు అంకితమైన యువ నాయకుడు యలమంచి ఉదయ్ కిరణ్ గారిపై రూపొందించగా, వాటిని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ ఘనంగా ఆవిష్కరించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ యువ నాయకుడు, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు అయిన యలమంచి ఉదయ్ కిరణ్ గారి సేవా నిబద్ధత, నాయకత్వ ప్రతిభ, ప్రజల పట్ల అంకిత భావాన్ని ప్రతిబింబించేలా ఈ గీతాలు రూపొందించబడ్డాయి. ఈ పాటలను టీమ్ యలమంచి ఉదయ్ కిరణ్ మరియు గోకినేపల్లి రమేష్ జన్మదిన సందర్భంగా ప్రేమతో అంకితం చేశారు. హన్మకొండకు చెందిన ప్రముఖ రచయిత శ్రీకాంత్ రచించిన ఈ గీతాలు యువతలో చైతన్యం నింపేలా, నాయకత్వ విలువలను ప్రతిఫలించేలా రూపుదిద్దుకున్నాయి. యలమంచి ఉదయ్ కిరణ్ విశేష సేవా కార్యక్రమాలు సమాజంలోని అన్ని వర్గాల శ్రేయస్సే లక్ష్యంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, జియోమెట్రీ బాక్సుల పంపిణీ, వృద్ధాశ్రమాలు--అనాథాశ్రమాలకు అన్నదానం, ఫలాల పంపిణీ, వికలాంగులకు సహాయక పరికరాల అందజేత, ఉచిత మెడికల్ క్యాంపులు, కంటి పరీక్షలు, మందుల పంపిణీ, జి హెచ్ ఎం సి కార్మికులకు అన్నదాన కార్యక్రమాలు, మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సన్మానం, యువత కోసం స్పోర్ట్స్ కిట్ల పంపిణీ, పోటీలు నిర్వహణ, పేద విద్యార్థులకు ఫీజు సహాయం, గ్రేస్ ఆర్ఫనేజ్‌కు అన్నదానం వంటి అనేక కార్యక్రమాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందాయి. రాజకీయ రంగంలో చురుకైన ప్రజాసేవ కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందిస్తూ ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నారు. గణతంత్ర వేడుకలు, రైతు రుణమాఫీ వార్షికోత్సవాలు, సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు, కార్యకర్తల సన్మానాలు, రోడ్ల అభివృద్ధి, ట్రాఫిక్ సమస్యలపై చర్యలు, దేవాలయ కార్యక్రమాలు, వినాయక మండపాల సందర్శనలు, అన్నదాన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించారు.

**ముఖ్య అతిథుల ప్రశంసలు..**

పాటల ఆవిష్కరణ సందర్భంగా మాట్లాడిన ముఖ్య అతిథులు యలమంచి ఉదయ్ కిరణ్ గారు యువతకు ఆదర్శప్రాయ నాయకుడని, ప్రజాసేవనే జీవిత లక్ష్యంగా ముందుకు సాగుతున్న వ్యక్తిత్వమున్న నాయకుడిగా ప్రశంసించారు. ఆయన నాయకత్వం భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జాయింట్ యాక్షన్ కమిటీ ఎకనమికల్ వికర్ సెక్షన్ వైస్ ప్రెసిడెంట్ , శేరిలింగంపల్లి ప్రెసిడెంట్ వినోద్ రావు ,జి వి రెడ్డి,యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు,టీమ్ యలమంచితో పాటురాచమల్ల భాస్కర్ గౌడ్,బండి రామకృష్ణ గౌడ్, కుమార్ యాదవ్, రాధాకృష్ణ,గోకినేపల్లి రమేష్,కామినేని శ్రీనివాసు,రత్నాచారి,సతీష్,నాగ సాయి,బొబ్బా సాయి తదితరులు పాల్గొన్నారు..

# నామినేషన్ల కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు





**చౌటుప్పల్.జనవరి 29. ప్రభాత సూర్య :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత అధికారులు జాగ్రత్త వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. గురువారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యాలయంలో నామినేషన్ సెంటర్ ను యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు సందర్శించి మున్సిపల్ నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ఈ నెల 30 వరకు కొనసాగుతుందని తెలిపారు. నామినేషన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కౌంటర్లు, భద్రతా చర్యలు, త్రాగునీరు,తదితర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేయడానికి వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, పారదర్శకంగా నామినేషన్ ప్రక్రియ నిర్వహించాలని వారు సూచించారు.నామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేసుకునేలా అభ్యర్థులకు అవగాహన కల్పించాలన్నారు. నామినేషన్ కేంద్ర పరిసరాలలో గుంపులుగా ఏర్పడకుండా చూడాలన్నారు. ప్రతి నామినేషన్ పత్రాన్ని నిశితంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, రెవిన్యూ అధికారి అంజయ్య, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి: ఆందోలు కళ్యాణ్ కుమార్

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి29:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామంలో యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి ఆందోలు కళ్యాణ్ కుమార్ అండర్ 20 కబడ్డీ క్రీడలు నిర్వహించారు.రెండు రోజుల పాటు జరిగిన కబడ్డీ క్రీడలు ఎంతో ఉత్సాహంగా జరిగినట్లు నిర్వాహకులు ఆందోలు కళ్యాణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ యువతకు క్రీడా స్ఫూర్తి పెంపొందించడాని కే ఈ కబడ్డీ క్రీడలు నిర్వహించినట్లు తెలిపారు.యువత చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలని,క్రీడలు మానసిక వికాసానికి దోహద పడతాయన్నారు. ఈ అండర్ 20 కబడ్డీ క్రీడల్లో 12 టీం లు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కబడ్డీ క్రీడల్లో బీసీ డి బుల్లెట్ టీమ్ విజయం సాధించి ,హనుమాన్ టీం ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా గెలిచిన ప్రథమ ద్వితీయ బహుమతులు నిర్వాహకులు కళ్యాణ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కృష్ణా గౌడ్,సాకలి సులోచన,సుభాష్,సీనియర్ కబడ్డీ క్రీడా కారుడు అచ్చని శ్రీనివాస్,తలారి ఆంజనేయులు,పూసల అఖిల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

## చౌటుప్పల్ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు





**చౌటుప్పల్.జనవరి 29. ప్రభాత సూర్య :** నామినేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి ఎం హనుమంతరావు అన్నారు. గురువారం చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో రెండో రోజు నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించినకై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నామినేషన్ల స్వీకరణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు.వార్డు స్థానాలకు ఎన్ని నామినేషన్లు దాఖలు అయ్యాయి తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిబంధనలకు అనుగుణంగా స్వీకరణ ప్రక్రియ జరుగుతోందా లేదాని ఆయన స్వయంగా పరిశీలన చేశారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు,హెల్ప్ డెస్క్, కంట్రోల్ రూమ్ ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు. నామినేషన్ పత్రాల స్వీకరణ నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేశారా అని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం నామినేషన్ పత్రాలను స్వీకరించాలని అధికారులకు తెలిపారు. అభ్యర్థుల దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను, సంబంధిత రిజిష్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. నామినేషన్లు సమర్పించే సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పరిశీలించాలని అధికారులకు సూచించారు. రెండవ రోజు ఎంతమంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారని తెలుసుకున్నారు. అలాగే నామినేషన్ పత్రాలకు జతచేవల్సిన ధృవపత్రాలు సరిగా ఉన్నాయా లేదా తనిఖీ చేయాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా జరుగుతుందా అని, నామినేషన్ల స్వీకరణలో జాగ్రత్తగా వ్యవహరించాలని అలాగే పలు సలహాలు, సూచనలు చేస్తూ అధికారులకు దిశనిర్దేశం చేశారు.టీ.పోల్ యాప్ లో ఎన్నికల రిపోర్టులు అప్లోడ్ చేయాలన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తును సమీక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ జి వెంకటరామిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడలే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్.





**పటాన్చెరు జనవరి 29 ప్రభాత సూర్య:** పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్‌లో నిర్వహించిన వార్షిక క్రీడా దినోత్సవం వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ గారితో కలిసి బీఆర్ఎస్ నాయకులు, ఎమ్. డి. ఆర్. ఫౌండేషన్ కో–ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, క్రీడలు కేవలం పోటీలు మాత్రమే కాకుండా జీవితం నేర్పే గొప్ప పాఠశాలలాంటివని అన్నారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం, సహనం, క్రమశిక్షణను పెంపొందిస్తాయని చెప్పారు. ఆరోగ్యంగా ఉన్న శరీరంలోనే బలమైన ఆలోచనలు పుడతాయని, అందుకే చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గెలుపు ఒక్కరోజు ఆనందాన్ని ఇస్తే, ఓటమి జీవితాంతం ఉపయోగపడే అనుభవాన్ని నేర్పుతుందని ఆయన అన్నారు. ప్రతి పోటీ విద్యార్థులను మరింత బలంగా, ధైర్యంగా తీర్చిదిద్దుతుందని తెలిపారు. క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనడం ద్వారానే నిజమైన విజయాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ రోజు మైదానంలో అడుగు పెట్టిన ప్రతి విద్యార్థి, విద్యార్థినీ ఇప్పటికే విజేతలేనని ప్రశంసించారు.విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి, స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి సాధన చేస్తే అసాధ్యం అనే మాటే ఉండదని అన్నారు. క్రీడలు నాయకత్వ గుణాలు, టీమ్ వర్క్, పరస్పర గౌరవాన్ని అలవర్చడంతో పాటు, భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. చదువులోనూ, ఆటలోనూ సమతుల్యత సాధించినప్పుడే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని తెలిపారు. విద్యార్థుల ఎదుగుదలకు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో కీలకమని, ఈ మూడు కలిసి పనిచేసినప్పుడే పిల్లలు రాష్ట్ర, జాతీయ స్థాయిలకే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ ప్రతిభ చాటగలరని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో.ఎమ్. ఈ. ఓ. నాగేశ్వర రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోసం బాబు, సెల్వన్ ఫాదర్, ఎమ్. డి. ఆర్. ఫౌండేషన్ అధ్యక్షులు మధు, ప్రవీణ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు ఎమ్. పి. ఆర్. యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణం అందరి బాధ్యత







### సురక్షిత ప్రయాణమే కుటుంబ సంతోషానికి మార్గం

### అవగాహనతో ప్రమాదాలు తగ్గుముఖం

### సింగనమల సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. కౌలుట్లయ్య

### 'హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్'లో రోడ్డు భద్రతపై అవగాహన

**అనంతపురం, జనవరి 29(ప్రభాత సూర్య):** ప్రమాద రహిత ప్రయాణానికి ప్రతి ఒక్కరం పాటుపడదామని సింగనమల సిఐ జి. కౌలుట్లయ్య సూచించారు. అనంతపురం జిల్లా సింగనమల మండలం లోలూరు క్రాస్ వద్ద టయోటా షోరూం ఎదురుగా ఉన్న ప్రముఖ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అయిన 'హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్'లో గురువారం 'రోడ్డు భద్రత.. మా భాధ్యత' కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు సింగనమల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. కౌలుట్లయ్య 'హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యానికి' సిబ్బందికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ కౌలుట్లయ్య మాట్లాడుతూ అవగాహన, అప్రమత్తతతో ప్రతి ఒక్కరూ ప్రయాణాలు సాగిస్తే ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పడుతుందని అన్నారు. ప్రతి రోజు స్కూల్‌కు వచ్చే వారు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సిఐ కౌలుట్లయ్య సూచించారు. రెండు చక్రాల వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. నాలుగు చక్రాల వాహనాలు నడిపే వారు సీటుబెల్ట్ ధరించాలి కోరారు. అధిక వేగం మానుకోవాలని పేర్కొన్నారు. స్పీడ్ బ్రేకర్లు, మలుపులు, ప్రమాదకర ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు. మన ప్రాణాలు మన చేతుల్లోనే ఉన్నాయని, మనం సురక్షితంగా ఉంటేనే మన కుటుంబం సంతోషంగా ఉంటుందని సిఐ కౌలుట్లయ్య సందేశం ఇచ్చారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాహనాలు నడపాలి ఈ సందర్భంగా సిఐ తెలిపాడు. ఈ సందేశాన్ని అందరికీ తెలియజేయాలనే ఉద్దేశంతో 'హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్' యాజమాన్యం ఇలాంటి మంచి కార్యక్రమాల నిర్వహణకు ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని 'హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్' యాజమాన్యం ప్రత్యేక చొరవతో నిర్వర్తిస్తున్న సామాజిక బాధ్యతను కొనియాడారు. స్కూల్ పిల్లల నుంచి తల్లిదండ్రుల వరకు అందరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఈ సందర్భంగా సి.ఐ కౌలుట్లయ్య సూచించారు. హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ జి.ఎం రామ సుబ్బారెడ్డి,సి.ఏ.ఓ ప్రతాప్ రెడ్డి, ఏ.జి.ఎం. శంకర్ నారాయణ,ప్రిన్సిపాల్ ఉమా, పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఘనంగా ఎస్. రామస్వామి జన్మదిన వేడుకలు....

**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్యామిలేటి రామస్వామి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మాదాపూర్ లోని అయ్యప్ప సొసైటీలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ సభ్యులు, నాయకులు, బంధుమిత్రులు, మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూకల ప్రేమ్ కుమార్ యాదవ్, ఈరన్ సురేష్, పవన్, సుధాకర్,సర్దార్, నరేష్, జగన్, రమేష్, షేరణయ్య తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

# నామినేషన్ల వివరాలు వెల్లడించిన మున్సిపల్ కమిషనర్



**చౌటుప్పల్.జనవరి 29. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ పురపాలక సంఘం పరిధిలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం రెండవ రోజు ముగిసిందని, నామినేషన్లు దాఖలైన వివరాలను మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీలోని మొత్తం 20 వార్డులకు గాను గురువారం 59 నామినేషన్లు దాఖలైనట్లు ఆయన వివరించారు.వార్డుల వారీగా కమిషనర్ వెల్లడించిన వివరాల ప్రకారం..2వ వార్డులో అత్యధికంగా 6 నామినేషన్లు రాగా,5,10,18వ వార్డుల నుండి ఐదుగురు చొప్పున అభ్యర్థులు నామినేషన్లు వేశారు.17వ వార్డులో నేడు ఎటువంటి నామినేషన్లు దాఖలు కాలేదన్నారు. మిగిలిన వార్డులలో 1 నుండి 4 వరకు నామినేషన్లు స్వీకరించబడ్డాయి.

**పార్టీల వారీగా**

దాఖలైన మొత్తం 59 నామినేషన్లలో పార్టీల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి: బీఆర్ఎస్ -16,కాంగ్రెస్-15, బీజేపీ-15, సీపీఐ-05, ఇండిపెండెంట్లు- 04, సీపీఎం- 02, టిఆర్పి -02 అభ్యర్థుల నుండి నామినేషన్లు దాఖలైనట్లు మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి వెల్లడించారు.ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతోందని, అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల కోడ్ పాటిస్తూ అధికారులకు సహకరించాలని కమిషనర్ కోరారు.

# పటాన్చెరు నియోజకవర్గం మున్సిపల్ ఎన్నికల నామిన్స్ వివరాలు ఇంద్రేశం లో 63... ఇస్నాపూర్ లో 66




**పటాన్చెరు జనవరి 29ప్రభాత సూర్య:** మండలం లోని ఇంద్రేశం మున్సిపల్ పరిధిలో గురువారం రెండో రోజు నామినేషన్ ల స్వీకరణ నేపథ్యంలో మొత్తం 18 వార్డులకు గాను బీజేపీ -13, కాంగ్రెస్ - 20,బీఆర్ఎస్ 21, ఇండిపెండెంట్ -09 మొత్తం 63 నామినేషన్ లు దాఖలు అయినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో మొత్తం 26 వార్డు లకు గాను కాంగ్రెస్ -28, బీజేపీ -15, బీఆర్ఎస్ -17 బీఎస్పీ -1,జనసేన - 1, ఇండిపెండెంట్ -4 మొత్తం 66 నామినేషన్ లు దాఖలైనట్లు అధికారులు తెలిపారు.





## గ్రామపంచాయతీకి ఫర్నిచర్ బహుకరించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి...

**ఆలేరు జనవరి 29. ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో గ్రామపంచాయతీ పాలకవర్గం కోరిక మేరకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి తల్లిదండ్రులు జనగాం సుశీల నరసింహారెడ్డి జ్ఞాపకార్థంగా తన సొంత నిధులతో గ్రామపంచాయతీకి అవసరమైన నూతన ఫర్నిచర్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ గాజుల దశరథ మరియు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఉపేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు ఎల్లవేళలా సహకారం అందిస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ నన్ను ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా.. ఒకటో వార్డ్ కౌన్సిలర్ చింతలపాణి సునీత శ్రీనివాస్ రెడ్డి....



**ప్రభాత సూర్య ఆలేరు జనవరి 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పరిధిలోని 1 వ వార్డులో కౌన్సిలర్ గా మళ్లీ గెలిపించినట్లైతే వార్డు అభివృద్ధికి మరింత కృషి చేస్తానని 1 వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ అభ్యర్థి చింతలపాణి సునీత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కౌంటర్లో తన నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొంది ఐదు సంవత్సరాలుగా 1వ వార్డు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. కాగా మళ్లీ అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి పనులు చేసి చూపిస్తామని తెలిపారు. రోడ్డు నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, అనేక అభివృద్ధి పనులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో చేస్తానని అన్నారు. అంతేకాకుండా 1 వార్డు ప్రజలు అందరూ ఒక నాయకునీగా కాకుండా నన్ను సేవకునిగా భావించాలని కోరారు. అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించి మళ్లీ సేవ చేసే అవకాశం వచ్చినందున నన్ను ఆశీర్వదించి గెలిపిస్తారన్న ధీమాను వ్యక్తం చేశారు.

## దాసరి గూడెం ను ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతా: ఉప్పల వెంకటరెడ్డి సర్పంచ్

**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం, దాసరి గూడెం గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం కొలువుదీరిన సందర్భంగా ఉప్పల వెంకటరెడ్డి సర్పంచ్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి నేటి వరకు చేసిన పురోగతి పనులపై వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామ సభ ద్వారా సమస్యలను గుర్తించి, పరిష్కారం దిశగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి గ్రామాల్లో త్రాగునీటి, మురికి కాలువల శుభ్రత, వీధి దీపాలు ఏర్పాటు మొక్కలను నాటడం, దోమలను నివారించడానికి పాగింగ్ చేపించడం, అంగన్వాడి ప్రీ ప్రైమరీ స్కూల్ ద్వారా విద్యను అందించడం ఆశా కార్యకర్తల ద్వారా గర్భిణీ స్త్రీలకు పిల్లలకు పోషకాహార పదార్థాలు అందించడం, స్వయం సహాయక సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు అందించడం, యువతి, యువకులకు విద్యా, ఉద్యోగ ఉపాధి కల్పనను ఏర్పాటు చేసే విధంగా, అందరికీ అందుబాటులో ఉంటానని నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామానికి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. అలాగే గ్రామ పంచాయతీ పాలకవర్గం, ప్రజల ఆశీర్వాదంతో ప్రతి గ్రామ పౌరునికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందే విధంగా కృషి చేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.



# గీతంలో భారత సాహిత్య సంస్కృతులపై చర్చాగోష్ఠి

## దేశ నలుమూలల నుంచి తరలి వచ్చిన ప్రసిద్ధ ప్రొఫెసర్లు





**పటాన్చెరు జనవరి 29ప్రభాత సూర్య:** మండలం లోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని ఆంగ్లం, ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో 'పరివర్తన దశ: భారతదేశంలో సాహిత్య సంస్కృతులు, సామాజిక-రాజకీయ ఉద్యమాలు' అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల చర్చాగోష్ఠిని గురువారం లాంఛనంగా ప్రారంభించారు. భారతీయ సందర్భంలో సాహిత్యం, భావజాలం, సంస్కృతి, సామాజిక పరివర్తనపై విమర్శనాత్మక చర్చల కోసం ప్రముఖ పండితులు, విద్యావేత్తలను ఈ సింపోజియం ఒకచోట చేర్చింది. 'వలసవాద, ప్రారంభ ఆధునిక భారతదేశంలో సాహిత్యం, భావజాలం, సామాజిక ప్రతిఘటన' అనే అంశంపై అమృత్ సర్ లోని గురునానక్ దేవ్ విశ్వవిద్యాలయం, ఎస్.ఆర్. ప్రభుత్వ మహిళా కళాశాలకు చెందిన డాక్టర్ అమన్ దీప్ కౌర్, డాక్టర్ జగ్విర్ సింగ్ లతో పాటు గీతం అధ్యాపకుడు డాక్టర్ జోంధలే రాహుల్ హిరామన్ ఉపన్యసించారు. 'కులాన్ని పున:నిర్వచించడం: 1872 నాటి ఒక తెలుగు నవల' అనే అంశంపై హైదరాబాదు విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ అల్లాడి ఉమ, ప్రొఫెసర్ ఎం.శ్రీధర్ కీలకోపన్యాసాలు చేశారు. ఒక నవల ఒకే సమయంలో కల్పితంగా, చారిత్రకంగా ఎలా ఉండగలదో ప్రొఫెసర్ శ్రీధర్ వివరించారు. శతాబ్దాలుగా ప్రబలంగా ఉన్న కుల వ్యవస్థను అది చిత్రించడంలో దాని చారిత్రకత ఉందని, అయితే శ్రీరంగరాజు అనే విజయనగర రాజు లేకపోవడంలో దాని కల్పిత అంశం స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు. సోనాబాయి ఒక లంబాడా అమ్మాయి నుంచి నాయక కుటుంబ సభ్యురాలిగా మారడం కూడా వాస్తవికతను కల్పితంగా పునర్నిర్మించడాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ఈ కథ ఎంపిక సూచించేదేమంటే, ఆమె లంబాడా మహిళగానే ఉండి ఉంటే, ఆనాటి కుల వివక్షతో నిండిన సమాజం ఈ నవలను అంగీకరించి ఉండేది కాదని, అయితే, అంటరాని కులాల పట్ల నవలా రచయిత వైఖరిని విమర్శించవచ్చన్నారు. ఈ విధంగా ప్రొఫెసర్ శ్రీధర్ సాహిత్యంలో ఆధునికత గురించి కీలకమైన ప్రశ్నలను లేవనెత్తి, హిందూ సమాజ వ్యవస్థకు కేంద్రంగా ఉన్న కులం, గిరిజన దృక్కోణాల ద్వారా శ్రీరంగనాథ చరితము వంటి గ్రంథాలను పున:పరిశీలించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. 'వలసవాద స్థానిక సంస్కృతులలో లింగం, లైంగికత, నైతిక ఆందోళన' అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో సంబల్ పూర్ లోని గంగాధర్ మెహర్ విశ్వవిద్యాలయ ఆచార్యుడు డాక్టర్ పి.మురళీధర్ శర్మ, వెల్లూరు ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి అధ్యాపకురాలు డాక్టర్ మీను బి., గీతం ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ ఆలోచింపజేసే ప్రసంగాలను అందించారు. వక్తలు లింగం, నైతికత, స్థానిక సాహిత్య సంప్రదాయాల మధ్య ఉన్న సంబంధాలను విశ్లేషించారు. జీఎస్ హెచ్ఎస్ ఇన్ ఛార్జి డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ తరు, ప్రొఫెసర్ డీ.ఆర్.పీ.చంద్రశేఖర్, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు కూడా ఈ సింపోజియంలో పాల్గొన్నారు. 'భక్తి, అంతర్గతత్వం, ఆధునిక భారతదేశంలో నైతిక-రాజకీయ కర్తలను రూపొందించడం' అనే కార్యక్రమంలో రెండో రోజు సింపోజియం ఆరంభం కానుంది. దేవ్ గఢ్ కళాశాలకు చెందిన డాక్టర్ శిఖా మహర్షి, రావెన్ షా విశ్వవిద్యాలయ ఆచార్యులు ఉర్మిశ్రీ బెడమట్ట, గీతం అధ్యాపకుడు డాక్టర్ అభిలాష్ ఉపన్యసించనున్నారు. జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయ ఆచార్యుడు ప్రొఫెసర్ ఉదయ కుమార్ 'సామాజికత యొక్క సాహిత్యం, భాషలు: కేరళ నుంచి కొన్ని గమనికలు' అనే అంశంపై కీలకోపన్యాసం చేస్తారు. ఈ రెండు రోజుల సింపోజియం 'పరివర్తన దశలోని విషయాలు, పరివర్తనాత్మక గ్రంథాలు, ఆధునికత' అనే కార్యక్రమంతో ముగియనుంది. ఇందులో ముంబై లోని ఎస్ఎన్ డీటీ మహిళా విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ ద్రుపది చటోపాధ్యాయ, షిల్లాంగ్ లోని ఈశాన్య హిల్ యూనివర్సిటీ ఆచార్యులు డాక్టర్ సోమజ్యోతి మృధా, గీతం-విశాఖ అధ్యాపకుడు ఫుజైల్ అసర్ సిద్దిఖీ ప్రసంగించనున్నారు. ఈ చర్చలు భారతీయ సామాజిక-సాంస్కృతిక సందర్భాలలో సాహిత్య ఆధునికత యొక్క పరిణామ స్వభావాన్ని, పరివర్తన చెందుతున్న విధానాన్ని ప్రస్ఫుటీకరిస్తాయి. మనదేశంలోని సాహిత్య సంస్కృతులు, సామాజిక-రాజకీయ ఉద్యమాలతో విమర్శనాత్మక సంబంధాన్ని పెంపొందిస్తూ, అంతర్-విభాగ సంభాషణకు ఒక శక్తివంతమైన వేదికను ఈ సింపోజియం అందజేస్తోంది.

## నాలుగు లేబర్ కోడ్ ల అమలును ఉపసంహరించుకోవాలి

### ఫిబ్రవరి 12 న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి.. ఆర్.జనార్ధన్ ఉపాధ్యక్షులు, ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర కమిటీ......




**ఆలేరు జనవరి 29 ప్రభాత సూర్య:** మోడీ బీ జే పీ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించకుండా గందరగోళం మధ్యన ఎలాంటి చర్చలు లేకుండానే 2019-20 లో ఆమోదించారని, ఈ లేబర్ కోడ్ లు నేడు దేశ కార్మిక వర్గానికి గొడ్డలి పెట్టుగా మారి భవిష్యత్ ను చీకటి చేస్తుందని,అసలు సోషల్ సెక్యూరిటీ(సామాజిక భద్రత)అనేదే లేకుండా చేస్తాయని,కార్మికులను యజమానులు కట్టుబానిసలుగా చేసి మనిషి రక్తాన్ని జలగ ఎలా పీలుస్తుందో కార్మికుల శ్రమను యజమానులు యదేచ్ఛగా దోచుకుంటారని ఇది బీ జే పీ ఈ దేశ కార్మిక వర్గానికి చేస్తున్న తీరని ద్రోహం అని, ఈ నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ,బీ జే పీ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించకుంటే కార్మికుల ఉనికికే పెద్ద ప్రమాదమని ఈ ప్రమాదాన్ని కార్మిక వర్గ ప్రతిఘటన ద్వారా ఎదుర్కోవాలని అందులో భాగంగానే ఫిబ్రవరి 12 దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె కు కార్మిక సంఘాలు పిలుపు నిచ్చాయని ఈ సమ్మెలో సంఘటిత,అసంఘటిత రంగ,ఉద్యోగ సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు)తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జనార్ధన్ పిలుపు నిచ్చారు.గురువారం నాడు ఆలేరు ఆర్య వైశ్య భవన్ లో ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12 దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె సన్నాహక సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు పద్మ సుదర్శన్ అధ్యక్షత వహించారడు. ఈ సదస్సులో గీత కార్మిక సంఘం ఐ ఎఫ్ టి యు జిల్లా సీనియర్ నాయకుడు డొంకెన శ్రీహరి,ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు యెల గందుల సిద్దులు,కల్లెపు చంద్రయ్య,పంజాల మురళి, బీబీనగరం నర్సింహులు, సుంచు రాములు, సుంచు అంజయ్య, ప్రజా సంఘాల నాయకులు తమ్మడి అంజయ్య, వంగాల నర్సింహారెడ్డి, చిర బోయిన కొమురయ్య,కడకంచి బీరయ్య తదితరులు పాల్గొన్నారు.




## నన్ను ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..

### 11 వార్డ్ బిజెపి కౌన్సిలర్ బందెల సుభాష్....



**ప్రభాత సూర్య ఆలేరు జనవరి 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పరిధిలోని 11 వ వార్డులో కౌన్సిలర్ గా గెలిపించినట్లైతే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని 11 వ వార్డు కౌన్సిలర్ బిజెపి అభ్యర్థి బందెల సుభాష్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కౌంటర్లో తన నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే ఎన్నో అభివృద్ధి పనులు చేసి చూపిస్తామని తెలిపారు. అంతేకాకుండా 11 వార్డు ప్రజలు అందరూ ఒక నాయకునీగా కాకుండా నన్ను సేవకునిగా భావించాలని కోరారు. అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించి చేసే అవకాశం వచ్చినందున నన్ను ఆశీర్వదించి గెలిపిస్తారన్న ధీమాను వ్యక్తం చేశారు.





## గెద్దెల పైకి చేరిన సమ్మక్క సారక్కలు

**ఆలేరు 29. ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక సమీపంలో శుక్రవారం వనదేవతలు సమ్మక్క, సారలమ్మ గద్దెలపై కొలువు తీరారు. భక్తులు కోలహాలం మధ్య మేళ తాళాలు, డప్పుల, చప్పుల వాయిద్యాలతో శివసత్తుల మధ్య పూజారులు కుంకుమ భరణి రూపంలో ఉన్న వనదేవతలను వెదురు బొంగును గద్దెలపై కొలువుదీరడంతో ఒక్కసారిగా జాతర ప్రాంగణాలన్ని కిటకిటలాడాయి. చుట్టుప్రక్కల మండలాల గ్రామాల నుండి తల్లులను దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు సమర్పించి వనభోజనాలు ఏర్పాటు చేసుకున్నారు.

## ఆదరించండి.. మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి .. పాసికంటి శ్రీనివాస్..



**ఆలేరు. జనవరి 29 ప్రభాత సూర్య:** నన్ను మీరందరూ ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ 8వ వార్డు అభ్యర్థి పాసికంటి శ్రీనివాస్ ఆ వార్డు ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారం భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ మున్సిపాలిటీ 8వ వార్డు లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల మేనిఫెస్టో గురించి వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. 8 వ వార్డు ను అనేక రకాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఆ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని శ్రీనివాస్ అన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా
### రాజమణి మురళీధర్ యాదవ్




**ప్రభాత సూర్య నర్సాపూర్ జనవరి 29:** నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో కౌన్సిలర్ గా గెలిపించినట్లైతే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని 4వ వార్డు కౌన్సిలర్ బిజెపి పార్టీ అభ్యర్థి రాజమణి మురళీధర్ యాదవ్ అన్నారు. గురువారం నర్సాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కౌంటర్లో తన నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత మున్సిపల్ ఎన్నికల్లో తన భర్త గెలుపొంది మున్సిపల్ చైర్మన్ గా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. కాగా తనకు నాల్గవ వార్డులో అవకాశం ఇచ్చి గెలిపిస్తే అభివృద్ధి పనులు చేస్తానని తెలిపారు. రోడ్డు నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , స్ట్రీట్ లైట్లు, పెన్షన్లు వంటి అభివృద్ధి పనులు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు సహకారంతో చేస్తానని అన్నారు. అంతేకాకుండా 4వ వార్డు ప్రజలు అందరూ నన్ను సేవకురాలిగా భావించాలని, అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మీ అందరి సమస్యలు పరిష్కరించి అందుబాటులో ఉండి సేవ చేసే అవకాశం వచ్చినందున నన్ను ఆశీర్వదించి గెలిపిస్తారన్న ధీమాను అభ్యర్థి రాజమణి మురళీధర్ యాదవ్ వ్యక్తం చేశారు.

## 26 వార్డ్ అభివృద్ధి కొరకు కష్టపడి పని చేస్తా : ఎస్ కే, కైరున్ షఫీ

**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి:** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని వార్డు ప్రజలు ఆదరించాలని 26 వ వార్డు అభివృద్ధికి పాటుపడి పని చేస్తానని నాయకులు ఎస్కే, కైరున్ షఫీ అన్నారు. ఈ మేరకు 26వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా గురువారం నామినేషన్ దాఖలు చేస్తూ వనపర్తి మున్సిపాలిటీ రిటర్నింగ్ అధికారి శాంతన్న, శ్రీనివాసులు, నామినేషన్ పత్రాలు సమర్పించారు. అనంతరం కైరున్ షఫీ మాట్లాడుతూ.. వార్డు ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ, అభివృద్ధిలో పట్టణానికి ఆదర్శంగా 26 వ వార్డు ను తీర్చిదిద్దుతానని.. యువకులు వార్డు ప్రజలు తమను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తమను గెలిపిస్తే వార్డు ప్రజల అభీష్టం మేరకు పారదర్శకత పాలన లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు.



# ఉపాధి చట్టాన్ని దెబ్బతీసే "విబి జి రామ్ జీ చట్టాన్ని" రద్దు చేయాలి

- ఉపాధి కూలీల జోలికి వస్తే మోడీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు
- రోజుకు కూలి రేటు రూ.600 పెంచాలి, 200 రోజుల పని దినాలు కల్పించాలి
- ఉపాధి కూలీల ఫోటో క్యాప్చర్ రద్దు చేయాలి
- ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు రైతులు కూలీలు పెద్ద ఎత్తున పాల్గొనాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అతిమేల మాణిక్



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 29 :** కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పేరు మార్పిడి చేసి విబిజి - రామ్ జీ చట్టాన్ని తీసుకురావడంతో ఉపాధి హామీ కూలీలలో ఈ చట్టంపై నమ్మకం లేకుండా పోయిందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు అతిమెల మాణిక్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని దెబ్బతీసే విబి జి - రామ్ జీ చట్టాన్ని, కార్మికులను బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఆయన అన్నారు.ఈరోజు కొండాపూర్ మండలం సీతారాం కుంట తాండ గ్రామీణ ఉపాధి పనులు చేస్తున్న కూలీలు పనిచేస్తున్న ప్రాంతానికి సిపిఎం నాయకులు వెళ్లి పరిశీలించారు. ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటూ వారితో కొద్దిసేపు సిపిఎం నేతలు ఉపాధి పనులు చేశారు. గడ్డపారతో తవ్వి పారతో మట్టి నింపి గంపను నేతిన పెట్టుకొని మోసారు. కార్మిక,, రైతు కూలీల ప్రజా వ్యతిరేక విధానాలకు కేంద్ర బిజెపి ప్రభుత్వం పాల్పడుతుందని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబి జి - రామ్ జీ స్కీమ్ ను తెచ్చి రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపిందాని మండిపడ్డారు, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శ్రామిక వర్గాలను మోడీ ప్రభుత్వం చావు దెబ్బ కొట్టిందని అన్నారు, ఉపాధి హామీ చట్టాన్ని దెబ్బతీసే విబి జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. రోజుకు ఉపాధి కూలీలకు రూ 600 పెంచాలని, 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఫోటో క్యాప్చర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని వారు ప్రభుత్వానికి కోరారు. కార్మికులకు కనీస వేతనం 26000 పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం, ఐకెపి వివో ఏ, ఉపాధి హామీ, నేషనల్ హెల్త్ మిషన్ లాంటి స్కీం లలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వం గుర్తించలేదని వారు మండిపడ్డారు.కార్మికులకు నష్టం చేసే 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని వారు ప్రభుత్వానికి అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు కూలీలకు నష్టం చేసి కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనాలు చేస్తుందని అన్నారు. తమ హక్కుల కోసం కార్మిక వర్గం మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెతో కేంద్ర మోడీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్తారని అన్నారు.కార్మికులు రైతులు కూలీలు ఐక్యంగా పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం కొండాపూర్ మండల కార్యదర్శి రాజయ్య మండల కమిటీ సభ్యులు బాబురావు ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అర్జున్, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కి నోటీసు అంటే తెలంగాణకే నోటీసు

- ఫోన్ ట్యాపింగ్ పేరుతో కేసీఆర్‌పై కేసులు కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపాటు
- తెలంగాణ ఆత్మగౌరవంపై దాడిగా కేసీఆర్‌కు నోటీసులు
- ఇది న్యాయపోరాటం కాదుడ రాజకీయ ప్రతీకారమే
- సూర్యుడిపై ఉమ్మి వేసినట్టే కాంగ్రెస్ చర్యలు
- ప్రజల తీర్పును తట్టుకోలేని పాలకుల భయం బయటపడింది
- ఆరు గ్యారెంటీల అమలులో విఫలమై డైవర్ట్ పాలిటిక్స్
- ప్రజా సంక్షేమం మరిచి రాజకీయ డ్రామాలు
- రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారు
- నామాపురం మాజీ ఎంపీటీసీ ఊరిపక్క సరిత నగేష్




**గట్టుప్పల్ జనవరి 29ప్రభాతవార్త:** మర్రిగూడ మండల కేంద్రంలో నామాపురం మాజీ ఎంపీటీసీ ఊరిపక్క సరిత నగేష్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసి, దశాబ్దకాలం పాటు తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన చరిత్రాత్మక నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై ఫోన్ ట్యాపింగ్ పేరిట కేసులు నమోదు చేసి నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వపు సిగ్గుమాలిన, దిగజారిన రాజకీయ కక్ష సాధింపు చర్య అని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన కేసీఆర్‌పై రాజకీయ బురద చల్లే ప్రయత్నం సూర్యుడిపై ఉమ్మి వేసినట్టేనని, చివరకు అదే వారి ముఖానికే పడుతుందని హెచ్చరించారు. ఇది న్యాయపోరాటం కాదని, పూర్తిగా రాజకీయ ప్రతీకార భావంతో చేపట్టిన చర్యేనని స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ప్రజల తీర్పును తట్టుకోలేని పాలకుల భయాన్ని బట్టబయలు చేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించిన కేసీఆర్‌పై నోటీసులు జారీ చేయడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని, రాష్ట్ర ప్రజల మనోభావాలను అవమానించడమేనని రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర స్పందన వ్యక్తమవుతోందన్నారు. అందుకే నేడు రాష్ట్రవ్యాప్తంగా"కేసీఆర్‌కి నోటీసు అంటే తెలంగాణకే నోటీసు" అనే నినాదం ప్రతిధ్వనిస్తోందని తెలిపారు. ఇదిలా ఉండగా, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి, ప్రజల దృష్టిని మళ్లించేందుకు డైవర్ట్ పాలిటిక్స్‌లో భాగంగా ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని కావాలనే తెరపైకి తీసుకొచ్చిందని మండిపడ్డారు. ప్రజాపాలన పేరుతో ప్రజలను నట్టేట ముంచుతున్న ఈ ప్రభుత్వానికి రాబోయే కాలంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని, ప్రజా తీర్పు తప్పదని ఆయన హెచ్చరించారు.

# పల్లె బాట కార్యక్రమంలో విద్యుత్ సమస్యలపై సమీక్ష



**పెబ్బేరు జనవరి 29 ప్రభాత సూర్య :** పెబ్బేరు మండలం బునియాదిపురం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని తక్షణ పరిష్కార చర్యలు చేపట్టేందుకు పల్లె బాట కార్యక్రమంను గ్రామ సర్పంచ్ వజగౌనీ విజయ్ గౌడు.విద్యుత్ ఏఈ కిరణ్ కుమార్ రెడ్డి. ఆధ్వర్యంలో గ్రామంలో వార్డుల వారీగా పర్యటించారు. సర్పంచ్ వజగౌని విజయ్ గౌడ్ మాట్లాడుతూ తక్కువ వోల్టేజ్ సమస్యలు. పాడైపోయిన విద్యుత్ స్తంభాలు. లూజ్ వైర్లు. ట్రాన్స్‌ఫార్మర్ సంబంధిత ఇబ్బందులు.వంటి సమస్యలను ప్రజల నుండినేరుగా.తెలుసుకుని విద్యుత్ అధికారులకు. తెలిపారు. ఏఈ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సమస్యలపై ప్రతి సమస్యకు ప్రాధాన్యత చూపిస్తామని, అన్నారు చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామని అధికారులు తెలిపారు. పెద్ద సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు విద్యుత్ శాఖ గ్రామ పాలకవర్గం సమన్వయంతో సేవలు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో విద్యుత్ సమ్యలను పూర్తిగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో. వార్డు మెంబర్లు . .మేకల శాంతమ్మ. గోవిందు లైన్మెన్లు రామచంద్రయ్య. శంకర్. గుణపురం గ్రామ ప్రజలు వడ్ల స్వామి. బాలకురుమూర్తి. రజిని బాబు తదితరులు పాల్గొన్నారు

## ఎసిబికి చిక్కిన నార్నూర్ ఎ.ఇ. శ్రీకాంత్ డిస్మిస్

**అవినీతికి పాల్పడితే కటకటాలే...బ్లాక్ లిస్టులో వివరాలు**

**హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి. వి. పి. గౌతం**

హైదరాబాద్ , జనవరి 28: విధి నిర్వహణలో అక్రమాలకు పాల్పడి, లంచం తీసుకుంటూ పట్టుబడిన ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల అవుట్ సోర్సింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గం శ్రీకాంత్ ను ఉద్యోగంలో నుంచి తొలగించామని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి.గౌతం తెలిపారు. ఇతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతోపాటు, భవిష్యత్తులో ఎక్కడా ఉద్యోగం రాకుండా వివరాలను బ్లాక్ లిస్టులో పెడుతున్నట్లు ప్రకటించారు. శ్రీకాంత్ గత ఏడాది మే నెల నుంచి విధులను నిర్వహిస్తూ మంగళవారం నాడు నార్నూర్ లో ఇందిరమ్మ లబ్ధిదారుల నుంచి లంచం డిమాండ్ చేసి, రెడ్ హ్యాండెడ్ గా దొరికారు.

## కంటైనర్ను ఢీకొట్టిన లారీ..

కాకినాడ: కాకినాడ జిల్లాలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కత్తిపూడి సమీపంలోని రావికంపాడు జంక్షన్ వద్ద లారీ కంటైనర్ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో కంటైనర్లోనే క్లీనర్ సజీవదహనమైనట్లు సమాచారం.ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసారు.

## మేడారంలో... విరజిమ్ముతున్న విద్యుత్ వెలుగులు



ములుగు: ద్యుత్ పరంగా మేడారంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సత్వర చర్యలు తీసుకుంటూ మిరుమిట్లు గొలిపేలా వెలుగుల మేడారంగా ఎన్పీడీసీఎల్ తీర్చిదిద్దింది.వెలుగుల జిగేల్ మనేలా తీరిచిద్దిన మేడారంకు అధికారులు, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బంది నిత్యం రౌండ్ ది క్లాక్ విధులు నిర్వహిస్తున్నారు , ఇద్దరు డైరెక్టర్లు టి.మధుసూదన్, వి.మోహన్ రావు. చీఫ్ ఇంజనీర్లు కె. రాజు చౌహాన్, ఆశోక్ పర్యవేక్షణలో నలుగురు సూపరిండెంట్ ఇంజనీర్లు, ఏడుగురు డివిజన్ ఇంజనీర్లు, 30 మంది అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, సబ్ ఇంజనీర్లు 150 నుంది. 500 మంది ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ఉద్యోగులు మూడు బ్యాచ్ లుగా 30 మంది చొప్పున విధులు నిర్వహిస్తున్నారు.

## బడ్జెట్ పై రియల్ ఆశలు

ముంబై, జనవరి 29 : ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ 2026ను ప్రవేశపెట్టడానికి సిద్ధమవుతున్న తరుణంలో, రియల్ ఎస్టేట్ రంగం మరోసారి భారీ అంచనాలు పెట్టుకుంది. పుంజుకుంటున్న ప్రీమియం హౌసింగ్ డిమాండ్, మౌలిక సదుపాయాల ఆధారిత వృద్ధి, పెరుగుతున్న నిర్మాణ వ్యయాలతో, పరిశ్రమ సమస్యలు పరిష్కరించగల, పర్మిషన్స్ వేగవంతం చేయగల, విస్తరిస్తున్న రంగానికి అనుగుణంగా చేపట్టే సంస్కరణల బడ్జెట్ కోసం రియల్ ఎస్టేట్ రంగం ఎదురు చూస్తోంది. గృహ రుణ పన్నుపై ఉపశమనం కోరుకునే గృహ కొనుగోలుదారుల నుంచి పరిశ్రమ హోదా, వేగవంతమైన అనుమతులను కోరుతున్న డెవలపర్ల వరకు, భారతదేశ పట్టణ వృద్ధికి సంబంధించిన తదుపరి దశను రూపొందించడానికి బడ్జెట్ 2026 ఒక కీలకమైన క్షణంగా భావిస్తున్నారు.భారతీయ రియల్ ఎస్టేట్ మార్కెట్ ఇటీవలి త్రైమాసికాల్లో గణనీయమైన వృద్ధిని ప్రదర్శించింది, దీనికి బలమైన తుది-వినియోగదారుల డిమాండ్, పెరుగుతున్న ఆకాంక్షలు, మౌలిక సదుపాయాలలో స్థిరమైన ప్రభుత్వ పెట్టుబడి కారణమయ్యాయి. అయినప్పటికీ, సవాళ్లు కొనసాగుతున్నాయి. కొనుగోలుదారులలో ఎక్కువ మందికి ఆర్థిక వెసులుబాటు ఒక అడ్డంకిగా ఉంది, అయితే డెవలపర్లు ఫైనాన్సింగ్ ఖర్చులు, నియంత్రణ జాప్యాలు, పెరుగుతున్న ఇన్పుట్ ధరలతో ఇబ్బంది పడుతున్నారు.పాధి కల్పన, +ఙాలో ఈ రంగం పాత్ర బలమైన ముద్ర వేస్తోంది. అందుకే సరైన గుర్తింపును కోరుతుందని పరిశ్రమ లీడర్లు వాదిస్తున్నారు. రియల్ ఎస్టేట్ అధికారికంగా పరిశ్రమ హోదాను మంజూరు చేయాలనే దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న డిమాండ్ . దీన్ని నెరవేర్చాలని కోరుతున్నారు. ఇది చౌకైన వ్యవస్థీకృత నిధులను అన్లాక్ చేస్తుంది. నియంత్రణ పర్యవేక్షణను క్రమబద్ధీకరిస్తుంది.పట్టణ ప్రాంతాల్లో సరసమైన గృహాల విస్తరించడానికి చాలా స్కోప్ ఉంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న టైర్ 2, టైర్ 3 నగరాల్లో భూమి, నిర్మాణ ఖర్చులను ప్రస్తుత ధరల పరిమితులు ఇకపై ప్రతిబింబించవని డెవలపర్లు వాదిస్తున్నారు, ఇక్కడ గృహ డిమాండ్ పెరుగుతోంది కానీ అధికారిక ప్రయోజనాలు పరిమితంగా ఉంటాయని అంటున్నారు.ప్రీమియం, లగ్జరీ హౌసింగ్ వైపు పెరుగుతున్న డిమాండ్ బడ్జెట్ అంచనాలను రూపొందించే మరొక ధోరణి. అనేక మార్కెట్లలో మిడ్-ప్రీమియం, హై-ఎండ్ విభాగాలు సరసమైన గృహాలను అధిగమిస్తుండటంతో, డెవలపర్లు సంస్థాగత పెట్టుబడి, దీర్ఘకాలిక మూలధన ప్రవాహాలకు మద్దతు ఇచ్చే విధానాలను కోరుకుంటున్నారు.సౌకర్యవంతమైన వర్క్స్పేస్ విభాగంలో, 315 వర్క్ అవెన్యూ వ్యవస్థాపకుడు మానస్ మెహ్రోత్రా, కోవర్కింగ్ సేవలకు, ముఖ్యంగా స్టార్టప్లు, చిన్న వ్యాపారాలకు రాయితీ, స్లాబ్ ఆధారిత +ు రేట్ల కోసం పిలుపునిస్తున్నారు. ఇంటీరియర్ ఫిట్-అవుట్లపై బ్లాక్ చేసిన ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ను తొలగించాలని, కోవర్కింగ్ చెల్లింపులపై 10 శాతం ఙఖా హేతుబద్ధీకరణను కూడా ఆయన కోరుకుంటున్నారు. భారతదేశ కోవర్కింగ్ పర్యావరణ వ్యవస్థను స్కేల్ చేయడానికి మెరుగైన నగదు ప్రవాహ నిర్వహణ, సంస్థాగత ఫైనాన్స్కు ప్రాముఖ్యత చాలా అవసరం అని అంటున్నారు. భారతదేశం రియల్ ఎస్టేట్ రంగం టైర్ 2కు విస్తరణ తదుపరి దశలోకి ప్రవేశిస్తున్నందువ గృహ డిమాండ్ను నిర్మాణాత్మకంగా పెంచడానికి బడ్జెట్ 2026 ఒక అవకాశం అని =జూూ ఇండియా జజూూ ప్రవీణ్ శర్మ అన్నారు.






## నామినేషన్ల ప్రక్రియను అత్యంత

# పారదర్శకంగా జరగాలి

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**పెబ్బేరు జనవరి 29 ప్రభాత సూర్య:** పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల కేంద్రాన్ని కలెక్టర్ ఆదర్శ్ సురభి సందర్శించి, ఏర్పాట్లను గురువారం. రిటర్నింగ్ అధికారులు పబ్లిష్ చేసిన ఎన్నికల నోటీస్ ఫామ్ 1 పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ అనంతరం హెల్ప్ డెస్క్ లో నామినేషన్లు వేయడానికి వచ్చేవారికి కావాల్సిన సమాచారాన్ని అందించాలని సూచించారు. ఓటర్ జాబితాను కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, స్వీకరించిన నామినేషన్లను ఎప్పటికప్పుడు టి-పోల్ వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసే వారికి సింబల్స్ ని చూపించాలని సూచించారు.

**కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ పరిశీలన**

అనంతరం పెబ్బేరులోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామగ్రి పంపిణీ సేకరణ మరియు ఓట్ల లెక్కింపు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కొరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. విశాల ప్రదేశంలో సులువుగా అర్థమయ్యేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో అవసరమైన అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పటిష్టమైన బారికేడ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్ను స్వయంగా పరిశీలించి, భద్రతా పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలుయాదయ్య, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, డీఎస్పీ వెంకటేశ్వర్లు మరియు ఇతర రెవెన్యూ, మున్సిపల్. అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మేడారంలో బైక్పై మంత్రి పొంగులేటి పరిశీలన

**జాతరలో పలువురితో చర్చలు..సమస్యలపై ఆరా**

**కలెక్టర్తో కలసి కలియతిరిగిన మంత్రి**

మేడారం,జనవరి 29(ఆర్ఎన్): మేడారం సాక్షిగా... అట్టహాసాల హంగులు లేవు.. కాన్వాయ్ల ఆర్భాటాలు లేవు.. జనం మధ్యకు వెళ్లాలనే తపన.. భక్తుల కష్టాలు స్వయంగా చూడాలనే సంకల్పం! తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మేడారం పర్యటన అలా సాగింది. గురువారం తెల్లవారు ఝాము నుంచి కార్యక్షేత్రంలోకి దిగి అందరినీ ఆశ్చర్య పరిచారు. మొన్నటి వరకు మేడారం అభివృద్ధి పనులను పర్యవేక్షించిన ఆయన ఇప్పుడు మేడారం జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దగ్గరుండి మరీ పర్యవేక్షించారు. గత రాత్రి గ్ద్దె చేరిన పెద్దమ్మలను సతీసమేతంగా దర్శనం చేసుకున్న పొంగులేటి తెల్లారేసరికల్లా ఓ సేవా కార్యకర్తలా కదనరంగంలోకి దూకారు. వనదేవతలు కొలువైన మేడారంలో సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించేందుకు మంత్రి సరికొత్త పంథాను ఎంచుకు న్నారు. కారు దిగి బైక్ ఎక్కారు. జిల్లా కలెక్టర్ టి.ఎస్.దివాకర్ను తన వెనుక కూర్చోబెట్టుకుని, స్వయంగా బైక్ నడుపుతూ గల్లీ గల్లీని చుట్టేశారు.



ప్రోటోకాల్ గోడలు బద్దలు కొట్టి, సామాన్యుడిలా భక్తుల చెంతకు చేరారు.జంపన్న వాగు వద్ద భక్తులకు అందుతున్న సౌకర్యాలను క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు. ఈపర్యటనలో సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్కుమార్ కూడా పాల్గొన్నారు. ప్రజా గొంతుక కోసం.. టీ కొట్టు వద్ద ఆగారు.హడావిడి పర్యటన కాదిది.. ఒక టీ కొట్టు వద్ద ఆగి, చాయ్ తాగుతూ అక్కడున్న భక్తులతో ముచ్చటించారు. ఛాయ్ వాలాతో చమత్కరించారు. 'ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? సౌకర్యాలు ఎలా ఉన్నాయి?' అంటూ ఆరా



తీశారు.అంతేగాక ఏ ఒక్క భక్తుడికి అసౌకర్యం కలగకూడదనే ఉద్దేశంతో అధికారులకు అక్కడికక్కడే దిశానిర్దేశర చేశారు.

# కేంద్ర కేబినెట్ లో నాగబాబు..?

విజయవాడ, జనవరి 29 : ఏపీలోశరవేగంగా రాజకీయాలు మారుతున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతోంది. రాజకీయంగా పట్టు బిగించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. కానీ ఆ పార్టీకి ఎంత మాత్రం అవకాశం ఇవ్వకూడదని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. అయితే పాలనాపరంగా చంద్రబాబు బిజీగా ఉండగా.. కూటమికి రాజకీయ రక్షణగా పవన్ కళ్యాణ్ ఉంటున్నారు. అందుకే విదేశీ పర్యటనలతో పాటు పెట్టుబడుల అన్వేషణ, అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం వంటి అంశాలపై ఫుల్ ఫోకస్ పెట్టారు చంద్రబాబు. అయితే పవన్ కళ్యాణ్ మాత్రం తన గ్రామీణ శాఖలతో పాటు రాజకీయపరమైన అంశాలకు పరిమితమవుతున్నారు. ఇటువంటి తరుణంలో పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటన కొనసాగుతుండడం అనేక రకాల చర్చ నడుస్తోంది. ఈరోజు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తో పాటు రైల్వే శాఖ మంత్రి వైష్ణవును కలుసుకోనున్నారు పవన్. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టుల ను పూర్తి చేయడం, కూటమిపరంగా రాజకీయ అంశాలపై కీలక చర్చలు జరుపుతారని తెలుస్తోంది.ఈ ఏడాది జూన్లో ఏపీ నుంచి నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతాయి. అయితే ఆ నాలుగు స్థానాలు టిడిపి కూటమికి దక్కుతాయి. గతంలో రెండు సార్లు రాజ్యసభ పదవులకు ఖాళీ ఏర్పడింది. టిడిపి తో పాటు బిజెపి ఆ పదవులను దక్కించుకుంది. జనసేనకు వివిధ సమీకరణలో భాగంగా చాన్స్ లేకుండా పోయింది. జనసేనకు ఇంతవరకు రాజ్యసభ ప్రాతినిధ్యం లేదు. ఈసారి రాజ్యసభ సీటుతో పాటు కేంద్ర మంత్రివర్గంలో స్థానం దక్కించుకోవాలని పవన్ భావిస్తున్నారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న పవన్ కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా తో ఇదే విషయం చర్చిస్తారని తెలుస్తోంది. రాజ్యసభ పదవితో పాటు కేంద్ర మంత్రి పదవి తమ పార్టీకి ఇవ్వాలన్న ప్రతిపాదన పెట్టనున్నట్లు సమాచారం.ఒకవేళ జనసేనకు రాజ్యసభ తో పాటు మంత్రి పదవి వస్తే ఎవరికి ఇస్తారు అన్నది ఇప్పుడు ప్రశ్న. ఇప్పటికే జనసేనకు ఇద్దరు లోక్సభ సభ్యులు ఉన్నారు. మచిలీపట్నం నుండి వల్లభనేని బాలశౌరి ఉన్నారు. కేంద్ర క్యాబినెట్లో జనసేనకు అవకాశం ఇస్తే ఆయన పేరును పరిశీలించే అవకాశం ఉంది. అయితే మెగా బ్రదర్ నాగబాబుకు కేంద్ర రాజకీయాలు అంటే ఇష్టం. రాజ్యసభ ద్వారా పెద్దల సభలో అడుగు పెట్టాలని ఆలోచన ఉండేది. ఆ ఛాన్స్ రాకపోయేసరికి సీఎం చంద్రబాబు గత ఏడాది నాగబాబును రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకుంటామని ప్రకటించారు. అయితే ఎమ్మెల్సీ అయ్యారు కానీ ఏడాది అవుతున్న మంత్రి వర్గంలోకి తీసుకోలేదు. అయితే ఇప్పుడు జనసేనకు రాజ్యసభ పదవి ఇచ్చి కేంద్ర క్యాబినెట్లో ఛాన్స్ ఇస్తే నాగబాబుని పంపిస్తారని ప్రచారం నడుస్తోంది.

## అదే పేరుతోనే నన్ను సంభోధించండి

**సమంతా రిక్వెస్ట్**

నాగ చైతన్య తో విడాకులు తర్వాత చాలా కాలం వరకు సింగిల్ లైఫ్ ని గడుపుతూ వచ్చిన సమంత, కొన్నాళ్ళకు రాజ్ నిడిమోరు అనే బాలీవుడ్ డైరెక్టర్ తో ప్రేమాయణం నడపడం, రీసెంట్ గానే అతన్ని ఒక గుడిలో పెళ్లాడడం వంటివి జరిగింది. 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' వెబ్ సిరీస్ షూటింగ్ సమయం లోనే వీళ్లిద్దరి మధ్య స్నేహం ఏర్పడింది. కాలక్రమేణా ఆ స్నేహం కాస్త ప్రేమ గా మారడం, అది పెళ్లి వరకు దారి తియ్యడం జరిగింది. అయితే నాగ చైతన్య ని పెళ్లి చేయూస్కున్న వెంటనే 'సమంత అక్కినేని' గా పేరు మార్చుకున్న సమంత, ఇప్పుడు ఎందుకు మార్చుకోలేదు?, అంటే అలా పేరు మార్చుకోవడం ఈమెకు కలిసి రాలేదు కాబట్టి, ఇక మీదట అలాంటివి రిపీట్ చేయకూడదు అని అనుకుందా?, అసలు కారణం ఏంటి అని సోషల్ మీడియా లో పెద్ద ఎత్తున చర్చలు జరిగాయి.అయితే ప్రస్తుతం ఆమె నందిని రెడ్డి దర్శకత్వం లో 'మా ఇంటి బంగారం' అనే చిత్రం చేస్తోంది. ఈ సినిమాలో టైటిల్స్ పాడేటప్పుడు 'సమంత నిడిమోరు' అని పడుతుందట. ఆ సినిమా విడుదల తర్వాతే ఆమె సోషల్ మీడియా లో కూడా తన పేరు ని మార్చుకుంటుంది అట. ఇది అభిమానులకు స్వీట్ సర్ప్రైజ్ గా ఉండబోతుంది. సమంత క్రిస్టియన్ మతస్తురాలు అయినప్పటికీ, హిందూ దేవుళ్లను చాలా గట్టిగా నమ్ముతుంది. ఆమెకంటూ కొన్ని బలమైన సెంటిమెంట్స్ ఉన్నాయి. ఆ సెంటిమెంట్ కి అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. మరోపక్క సమంత ఏమి చేసిన విమర్శించే వాళ్ళు, ఈ అంశం పై కూడా నెగిటివ్ కామెంట్స్ చేస్తున్నారు. మరోవైపు ఆమె అభిమానులు సమంత తీసుకున్న ఈ నిర్ణయం పై హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇకపోతే సమంత వెండితెర పై హీరోయిన్ గా కనిపించి చాలా రోజులే అయ్యింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.